# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 138 | శనివారం 17-05 -2025 | పేజీలు : 12 | వెల - 3




# ఆపరేషన్ సిందూర్ విజయవంతం

**ఈసారి మనపై దాడి చేస్తే పాకిస్థాన్ కు అదే చివరి రోజు అవుతుంది: సీఎం చంద్రబాబు**

**విజయవాడలో తిరంగా ర్యాలీ**

**హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్**

మహిళల నుదుట సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ తో ధీటుగా బదులిచ్చామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భారత్ పై తమ ఆటలు సాగవని పాకిస్థాన్ గ్రహించాలని, మన దేశంపై దాడి చేస్తే అదే వారికి చివరి రోజు అవుతుందన్నారు. ఉగ్రవాదంపై అలుపెరుగని పోరాటం చేస్తున్న సైనికులకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. మోదీ రూపంలో దేశానికి సమర్థవంతమైన నాయకుడు లభించాడని, ఉగ్రవాదం అంతు చూడాలని ప్రధాని సంకల్పించారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందరరేగా విజయవాడలో నిర్వహించిన తిరంగా ర్యాలీలో సీఎం చంద్రబాబు , జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం



# ఉపాధిహామీ పనుల్లో అక్రమాలకు చెక్

- విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలతో నిఘా
- ప్రతీ శుక్రవారం రోజ్‌గార్ దివస్ పేరిట సమావేశాలు
- జిల్లాలో పూర్తి కావస్తున్న కమిటీల నియామకాలు

ఉపాధిహామీ పథకం పనుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను నిరోధించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. ఉపాధిహామీ పథకంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు గ్రామస్థాయిలో విజిలెన్స్ మాని టరింగ్ కమిటీలను నియమిస్తున్నారు. జిల్లాలో 266 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. డిజిటల్ ట్రాకింగ్. రియల్ టైం రిపోర్టింగ్ ద్వారా ఉపాధిహామీ పథకాన్ని బలోపేతం చేయడంతోపాటు పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు కమిటీలను వేస్తున్నారు. గతం లోనూ ఈ కమిటీలు ఉన్నప్పటికీ, నామ్‌కే వాస్తేగా పని చేశాయి. కమిటీలు పకడ్బందీగా పని చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది.

-మిగతా2లో

### లంచం తీసుకుంటూ

# ఏసిబికి చిక్కిన విద్యుత్ శాఖ అధికారులు



**రుద్రవరం ప్రతినిధి మే 16 పల్లె వెలుగు**

ఆళ్లగడ్డ అసిస్టెంట్ డివిజన్ పరిధిలోని రుద్రవరం మండలం చిన్న కంబాలూరు విద్యుత్ శాఖ అధికారులు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ స్తంభాలకు సంబంధించి చలానా కాకుండా రైతు నుంచి రూ.40,000/- లంచం డిమాండ్ చేసిన అధికారులు, చివరకు రూ.30,000/- కు ఒప్పుకుని లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (%ూజదీ%) అధికారుల జాలంలో చిక్కారు. రుద్రవరం మండలానికి చెందిన ఓ రైతు, తన పొలానికి అవసరమైన 1 ట్రాన్స్ఫార్మర్ మరియు 4 విద్యుత్ స్తంభాల ఏర్పాటు కోసం చలానా చెల్లించానని ఇప్పుడు ట్రాన్స్ఫార్మర్ కోసం విద్యుత్ శాఖ సిబ్బంది రూ. 30,000 లంచం డిమాండ్ చేశారని బాధిత రైతు ఇచ్చిన ఫిర్యాదుతో స్పందించిన ఎసిబి అధికారులు ప్రత్యేక పన్నింగ్‌తో వారిని పట్టుకున్నారు.



# సర్వర్ కష్టాలు

**కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తుదారులకు అవస్థలు**

**భారీగా దరఖాస్తులతో సర్వర్లపై ఒత్తిడి.. ఆన్‌లైన్ కాని వైనం**

**అందుబాటులోకి రాని 'మనమిత్ర' వాట్సాప్ సేవలు**


**గ్రామ, వార్డు సచివాలయాలకు పోటెత్తుతున్న జనం**



# మంత్రి లోకేశకు అపూర్వ స్వాగతం

ఎమ్మెల్యే దగ్గుపాటి వెంక టేశ్వరప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేశకు అనంతపురం నగర శివారులోని తపోవనం వద్ద అపూర్వ స్వాగతం పలికారు. శుక్రవారం గుత్తిలో పర్యటన ముగించుకొని నగరానికి వచ్చిన నారా లోకేశకు రెండు భారీ జగమాలలతో స్వాగతం పలికారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తన తరలివచ్చారు. అలాగే మధ్యాహ్నం జేఎనటీయూ హెలి ప్యా డ్ వద్ద ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన బ్యాంక్ చైర్మన జేఎల్ మురళి, మాజీ మేయర్ స్వరూప,

టీడీపీ నాయకులు తలారి ఆది నారాయణ, గంగారామ్, కూచి హరి, రాయల్ మురళి, రాయల్ మధు, రమేష్, జోగి రాజేంద్ర, చేపల హరి, సిమెంట్ పోలన్న, పరమేశ్వరన, పోతుల లక్ష్మీనరసింహులు, కడియాల కొండన్న, పీఎల్ఎన మూర్తి, ఓంకార్‌రెడ్డి, డిష్ నాగరాజు, రాయల్ రఘు, ఓబుళపతి, నెట్టెం బాలక ృష్ణ తెలుగు మహిళలు స్వప్న, సంగా తేజస్విని, చరిత, భవానితోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులు నష్టపోకూడదు


**పంటలకు గిట్టుబాటు ధర రావాలి**

**బర్లీ పొగాకు క్వింటా 12,500కు, కోకో కిలో 500కు కొనాలి**

**రైతు దగ్గరున్న ధాన్యమంతా కొనుగోలు**

**అధికారులకు చంద్రబాబు ఆదేశాలు**

రాష్ట్రంలో పొగాకు రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోకుండా, రేటు తగ్గకుండా, గిట్టుబాటు ధరకు వ్యాపారులు కొనుగోలు చేసేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కోకో రైతులను దోపిడీ చేయకుండా కిలో రూ.500కు కొనుగోలు చేసేలా చూడాలని, రైతుల దగ్గరున్న ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని, మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు మిర్చిని అమ్మిన నిజమైన రైతుల జాబితాను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. శుక్రవారం ఉండవల్లిలోని నివాసంలో పొగాకు, కోకో, మిర్చి ధరలు, ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులు, వ్యాపారులతో సీఎం సమీక్షించారు. ఈ సందరరేగా సీఎం మాట్లాడుతూ 'పొగాకు ధర పతనం కావడం సరికాదు.



# బదిలీల సందడి

**ఉద్యోగుల స్థానచలనం ప్రక్రియ ఆరంభం**

**ఐదేళ్లు ఒకేచోట పనిచేసిన వారు కదలాల్సిందే**

ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ శు క్రవారం ఆరంభమైంది. విద్యాసంవత్సరం ఆరంభం అయ్యేందుకు సుమారు నెల రోజులు గడువు ఉంది. తాజాగా ఉద్యోగుల బదిలీల ప్రక్రియపై ఉన్న బ్యాన్‌ను 18 రోజులు ప్రభుత్వం ఎత్తివేసింది. శుక్రవారం నుంచి జూన్ 2 వరకు బదిలీల ప్రక్రియ, కౌన్సెలింగ్ ముగించాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. చాన్నాళ్ల నుంచి ఒకే సీటులో పాతుకుపోయినవారు కదలాల్సిన సమయం రాగా.. అలాగే బదిలీల కోసం ఎదురుచూస్తున్నవారికి కూడా కాస్త ఉపశమనం లభించినట్లయింది. జిల్లాలో సుమారు వెయ్యి మంది ఉద్యోగులు బదిలీ అయ్యే అవకాశం ఉంది. జూన్ 3 నుంచి బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. కాగా తాము కోరుకున్న చోటుకు కొంతమంది ఉద్యోగులు బదిలీ అయ్యేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. మరికొందరు అనారోగ్య కారణాలతో కుటుంబానికి దగ్గరగా బదిలీ చేసుకునేలా ప్రయత్నిస్తున్నారు. ఉద్యోగ సంఘాల నేతలకు మూడు టెర్మ్‌లు మాత్రమే అవకాశం కల్పించారు. గతంలా కాకుండా... గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరరల జాబితా కలెక్టర్ నుంచి సంబంధిత డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులకు వెళ్లాలి.

# తప్పుదారి పట్టిస్తారా



# ఉపాధిహామీ పనుల్లో అక్రమాలకు చెక్

గ్రామీణ ప్రాంతాలకు చెందిన వ్యవసాయ కూలీలు, ఇతరులు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస పోకుండా ఉండేందుకు 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని తీసుక వచ్చింది. ఈ పథకం ద్వారా యేటా జాబ్ కార్డులు కలిగిన కుటుంబాలకు 100 పని దినాలు కల్పించాలని లక్ష్యం విధించారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వమే నిధులను కేటాయిస్తోంది. కేటాయించిన నిధుల్లో 60 శాతం నిధులను కూలీలకు, 40 శాతం నిధులను మెటీరియల్ కాంపొనెంట్ పనులకు వెచ్చించాలని చట్టంలో పేర్కొన్నారు. ఏడాదికి సరిపడా ఉపాధి పను లను గుర్తించేందుకు యేటా నవంబర్, డిసెంబర్‌లో పనులను గుర్తిస్తారు. కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలకు కేటాయించే పని దినాలు, బడ్జెట్‌ను, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు కేటాయిస్తుంది. జిల్లాలో 1.19 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులను జారీ చేయగా, వీటిలో 2.44 లక్షల మంది కూలీలు ఉన్నారు. పెద్దపల్లి జిల్లాకు యేటా 20 నుంచి 27 లక్షల వరకు పని దినాలను లక్ష్యంగా విధిస్తున్నది. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం జిల్లాకు 13.99 లక్షల పని దినాలను మాత్రమే కేటాయించింది. ఉపాధి పనులు పారదర్శకంగా జరిగేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలు పర్యవేక్షించనున్నాయి.

**ఫ విజిలెన్స్ కమిటీలు నిర్వహించే విధులు..** ప్రతీ గ్రామంలో ఐదుగురు సభ్యులతో కూడిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తు న్నారు. ఈ కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలతోపాటు ఎస్సీ, ఎస్టీలు ఉండే విధంగా కార్యాచరణ రూపొందించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ కమిటీని ఎంపిక చేసి జిల్లా గ్రామీణ అభివ ృద్ధి సంస్థకు ప్రతిపాదిస్తారు. తద్వారా కలెక్టర్‌కు, అక్కడి నుంచి రాష్ట్ర అధికారులకు నివేదికలు పంపుతారు. రాష్ట్ర అధికారుల ఆమోదంతో ఈ కమిటీలు రంగంలోకి దిగనున్నాయి. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ వారానికి ఒకసారి పని చేసే ప్రదేశానికి వెళ్లి పరిశీలించాల్సి ఉంటుంది. ప్రతీ శుక్ర వారం ఉపా?ధిహామీ సిబ్బంది, కూలీలతో రోజ్‌గార్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నది. ఇందులో చేసిన పనుల కొలత, కూలీలకు డబ్బుల చెల్లింపు, పనుల నాణ్యత, కూలీల సమస్యల గురించి మాట్లాడ నున్నారు. అలాగే వ్యయం, సంబంధిత రికార్డులను తనిఖీ చేయాల్సి ఉంటుంది. సామాజిక తనిఖీ జరిగే సమయంలో విజిలెన్స్ కమిటీ రూపొందించిన నివేదిక లను అధికారులకు అందజేయనున్నారు. అందులో అక్రమాలు జరిగినట్లు తేలితే అందుకు బాధ్యులైన వారిపై అధికారులు చర్యలు తీసుకోనున్నారు. జిల్లాలో ఈ కమిటీల నియామకాలు పూర్తి కావస్తున్నాయి.

**ఫ విజిలెన్స్ కమిటీలతో పనుల్లో పారదర్శకత – కాళిందిని, డీఆర్‌డీవో, పెద్దపల్లి** గ్రామస్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీల ఏర్పాటుతో ఆయా గ్రామాల్లో జరిగే ఉపాధిహామీ పథకం పనుల్లో మరింత పారదర్శకత పెరగనున్నది. గతంలో గ్రామాల్లో వర్క్ కమిటీలు ఉండేవి. వాటినే విజిలెన్స్, మానిటరింగ్ కమిటీల పేరుతో పంచాయతీల్లో ఏర్పాటు చేస్తున్నాం. జిల్లాలో కమిటీల ఏర్పాటు పూర్తి కావస్తున్నాయి. ఈ కమిటీలు ప్రతీ శుక్రవారం రోజ్‌గార్ దివస్ నిర్వహించి ఉపాధి కూలీల సమ స్యలను పరిష్కరించడంతోపాటు పనుల గురించి చర్చించనున్నారు.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం

పవన్ కల్యాణ్, ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...

**సైనిక దళాలకు సెల్యూట్** పహల్గామ్ ఘటన గుర్తుకురాగానే మనలో పౌరుషం, ఉద్వేగం వస్తుంది. భార్య ముందే భర్తను, కొడుకు ముందే తండ్రిని మతం పేరు అడిగి మరీ చంపేశారు. ఆడబిడ్డల నుదుట తిలకం తుడిచిన ఉగ్రవాదులు ఈ భూమి మీద ఉండకూడదని ఆపరేషన్ సిందూర్ కు శ్రీకారం చుట్టాం. ఉగ్రవాదంపై పోరాడుతున్న మన సైనిక దళాలకు సెల్యూట్ చేస్తున్నాను. అత్యంత కఠినమైన పరిస్థితుల్లో దేశాన్ని కాపాడుతున్న జవాన్లకు నమస్కరిస్తున్నాను. వారి పోరాటం వల్లే మనం క్షేమంగా ఉన్నాం. మన దేశ గౌరవం, బలం, బలగం సాయుధ బలగాలే. రక్షణ దళాలు... ఉగ్రవాదులు ఈ దేశంపై కన్నెత్తి చూడకుండా పోరాడాయి. మన సైనికులను చూసి ఏపీనే కాదు... దేశమంతా గర్విస్తోంది. మనం అధైర్యపడాల్సిన అవసరం లేదు. జాతీయ జెండా చూడగానే మనందరిలో ఉత్సాహం, ఉద్వేగం, దేశభక్తి కలుగుతుంది. ఆ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య ఈ ప్రాంతం వారే కావడం మనందరికీ గర్వకారణం.

**ఉగ్రవాదంపై ప్రధాని మోదీ రాజీలేని పోరాటం** మన దేశానికి సరైన సమయంలో దొరికిన సమర్థ నాయకుడు ప్రధాని మోదీ. ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య ఉగ్రవాదం. మనం ఎప్పుడూ ఇతర దేశాలపై యుద్ధాలకు వెళ్లం. మన జోలికి వస్తే మాత్రం తగిన బుద్ధి చెప్పితీరుతాం. ప్రధాని మోదీ ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేస్తున్నారు. ఉగ్రవాదులు ప్రపంచంలో ఎక్కడా దాక్కున్నా తుదముట్టించేందుకు ప్రధాని సంకల్పం తీసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ తో శత్రు దేశాల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తీవ్రవాద రూపంలో మనదేశానికి వస్తే అదే వారికి చివరిరోజవుతుంది. మన దేశం రక్షణలోనే కాదు ఆర్థిక శక్తిగానూ ఎదుగుతోంది. కుట్రలు, కుతంత్రాలు, అసూయ పడేవారెవరూ మన దేశాన్ని ఏం చేయలేరు. 2047 నాటికి ప్రపంచంలోనే భారతదేశం మొదటి లేదా రెండో స్థానాల్లో నిలుస్తుంది. దేశ భద్రత, సమగ్రత కోసం మనమంతా ఏకతాటిపై నడవాలి. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ స్ఫూర్తితో ముందుకు వెళదాం అని సీఎం చంద్రబాబు అన్నారు.

# సర్వర్ కష్టాలు

కొత్త రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకునేందుకు గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్తున్న అర్జీదారులను సర్వర్ కష్టాలు వెంటాడుతున్నాయి. ఒకేసారి భారీస్థాయిలో దరఖాస్తులు వస్తుండటంతో సర్వర్లపై ఒత్తిడి పెరిగి, దరఖాస్తులు ఆన్‌లైన్ కావడం లేదని చెబుతున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోనే కాకుండా ఈనెల 15వ తేదీ నుంచి వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం పేర్కొంది. అయితే ఆ సేవలు ఇంతవరకు అందుబాటులోకి రాలేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాలకు దరఖాస్తుదారుల తాకిడి విపరీతంగా పెరిగింది. సర్వర్లు పనిచేయకపోవడంతో దరఖాస్తులు ఆన్‌లైన్ కావడం లేదంటూ అక్కడి ఉద్యోగులు వెనక్కి పంపిస్తున్నారని దరఖాస్తుదారులు చెబుతున్నారు. దీంతో ప్రజలు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మండుటెండలో పాట్లు పడుతున్నారు. రాష్ట్రంలోని అర్హులందరికీ కొత్త రేషన్ కార్డుల జారీతోపాటు ఇప్పటికే ఉన్న కార్డుల విభజన, సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామాల మార్పు, అనర్హుల కార్డుల సరెండర్, ఆధార్ సీడింగ్‌ను సరిచేసుకోవడం తదితర 10 రకాల సేవల కోసం దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం ఈనెల 7 నుంచి అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. పైగా జూన్‌లోనే కొత్త రేషన్‌కార్డులు అందజేస్తామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించడంతో ఏళ్ల తరబడి రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారంతా దరఖాస్తు ఫారాలు పట్టుకుని సచివాలయాలకు పరుగులు తీస్తున్నారు. కొత్తగా పెళ్లి చేసుకొని, వేరు కాపురాలు పెట్టుకున్న జంటలతోపాటు అర్హతలు ఉన్న పేద కుటుంబాల వారు పోటెత్తుతున్నారు. దీంతో అర్జీదారుల హడావుడితో రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాలు కిటకిటలాడుతున్నాయి. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా దరఖాస్తు అవకాశం కల్పిస్తే ఒత్తిడి తగ్గుతుందని భావిస్తున్నారు.

**10 రోజుల్లోనే 2,44,889దరఖాస్తులు** కొత్త రైస్ కార్డులు, ఇతర సేవల కోసం దరఖాస్తులు భారీగా వస్తున్నాయి. ఈనెల 7 నుంచి 16వ తేదీ వరకు 10 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 2,44,889 దరఖాస్తులు అందాయి. వీటిలో కొత్త కార్డుల కోసం 30,614, ఉన్న కార్డుల విభజన కోసం 20,392, కార్డుల్లో కొత్త సభ్యుల చేర్పుల కోసం 1,79,523, సభ్యుల తొలగింపు కోసం 6,397, తప్పు ఆధార్ సీడింగ్‌ను సరిచేయడానికి 3,743, కార్డుల సరెండర్ కోసం 260, చిరునామా మార్పు కోసం 3,799 మంది దరఖాస్తులు చేసుకోగా.. రేషన్ షాపుల రెన్యువల్స్ కోసం 161 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల సంఖ్య ఇంకా భారీగా పెరిగే అవకాశం ఉందని సివిల్ సప్లయిస్ వర్గాలు చెబుతున్నాయి.

# బదిలీల సందడి

గత ప్రభుత్వ హయాం నుంచి ఇప్పటివరకు ఒకేచోట ఐదేళ్ల పాటు ఉద్యోగం నిర్వర్తించిన ఉద్యోగులు తప్పనిసరిగా స్థానచలనం ఉంటుంది. ఈమేరకు బదిలీలకు సంబంధించిన షెడ్యూల్‌లో ప్రభుత్వం ప్రకటించింది. అలాగే ఐదేళ్లు ఒకేచోట సర్వీసు పూర్తికాని ఉద్యోగులు దరఖాస్తులను కూడా అభ్యర్థన పరంగా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ నెల 31న రిటైర్డ్ అయ్యే ఉద్యోగులకు బదిలీ ఉండదు. అయితే వాళ్లే బదిలీ కోరుకుంటే.. అడ్మినిస్ట్రేషన్ పరంగా అవసరమనుకుంటే పరిగణనలోకి తీసుకుంటారు.

**వివాదస్పదం లేకుండా..** ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌ల ప్రక్రియ అన్ని ప్రభుత్వ శాఖలలో జరగనుంది. ఇచ్చిన గడువులోగా బదిలీలు పూర్తిచేయాల్సిన బాధ్యత.. శాఖల వారీగా ఉన్నతాధికారులదే. ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగా బదిలీ చేపడితే ఎటువంటి వివాదాలు ఉండవు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సిఫార్సులు... గుర్తింపు సంఘాల నుంచి లేఖలు సమర్పించడంతో బదిలీల ప్రక్రియ వివాదాస్పదమైంది. ఇటువంటివి జరగకుండా కలెక్టర్ పర్యవేక్షణ ఉంటుంది. అలాగే ప్రతి శాఖలో బదిలీకి సంబంధించి ఇంటర్నల్ కమిటీ ఏర్పాటయ్యాక... ఇదంతా జరుగుతుంది. అనారోగ్య సమస్యలు ఉన్నవారికి, స్పౌజ్‌కోటాకు పాధాన్యముంటుంది. పదోన్నతి లభించినవారికి తప్పనిసరిగా స్థానచలనం ఉంటుంది.

# తప్పుదారి పట్టిస్తారా

**కాకాణిపై సుప్రీం ఆగ్రహం**
**క్వార్ట్జ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది**
**అరెస్టు నుంచి మినహాయింపు ఇవ్వలేం**
**సర్వోన్నత న్యాయస్థానం స్పష్టీకరణ**
**ముందస్తు బెయిల్‌కు నిరాకరణ**

క్వార్ట్జ ఖనిజం అక్రమ తవ్వకాల కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. అరెస్టు నుంచి రక్షణ కల్పించేందుకు సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం నిరాకరించింది. తనపై కేసుల్లేవంటూ కోర్టునే తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. క్వార్ట్జ ఖనిజాన్ని అక్రమంగా తవ్వి తరలించారంటూ నమోదు చేసిన కేసు, గిరిజనులను బెదిరించి ఊర్లు ఖాళీ చేయించారనే ఫిర్యాదుతో ఆయనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసు కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం కాకాణి తీవ్రంగా ప్రయత్నించారు. చివరకు ఈ కేసులపై ఆయన ఈ నెల 13న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ అరవింద్ కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. కాకాణి తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే, ఏపీ ప్రభుత్వం తరఫున ప్రేరణ హాజరయ్యారు. ఇది కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా పెట్టిన కేసేనని దవే తెలిపారు. హైకోర్టు డివిజన్ బెంచ్ వద్దే తేల్చుకోవచ్చు కదా.. ఇక్కడి వరకు ఎందుకు వచ్చారని ధర్మాసనం ప్రశ్నించింది. డివిజన్ బెంచ్ కేసును జూన్ 16కు వాయిదా వేసిందని, అందుకే ఇక్కడకు వచ్చామని దవే బదులిచ్చారు. తనపై గతంలో ఎటువంటి నేరారోపణలూ లేవని, అటువంటి కేసులేమీ తనపై నమోదు కాలేదని కాకాణి కోర్టును తప్పుదారి పట్టించేలా పిటిషన్‌లో పేర్కొన్నారని ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది ప్రేరణ ధర్మాసనం ద ృష్టికి తీసుకెళ్లారు. కేసులు ఉన్నాయని మీరెలా చెబుతున్నారని కోర్టు ప్రశ్నించింది. ఆయనే స్వయంగా 2024 ఎన్నికల అఫిడవిట్‌లో కేసుల వివరాలు స్పష్టం చేశారంటూ ప్రేరణ సదరు అఫిడవిట్‌ను ధర్మాసనం ముందుంచారు. దానిని పరిశీలించిన కోర్టు.. తమను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారంటూ కాకాణిపై మండిపడింది. కేసులో దర్యాప్తు కొనసాగుతోందని, వాస్తవాలేమిటో స్పష్టత రావాల్సిన అవసరం ఉందని, ఈ నేపథ్యంలో అరెస్టు నుంచి మినహాయింపు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు తెలిపింది. అయితే కొట్టివేయొద్దని.. ఉపసంహరించుకుంటామని దవే విజ్ఞప్తి చేయగా.. ధర్మాసనం అంగీకరించింది.

# రైతులు నష్టపోకూడదు

రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలి. పొగాకు కొనుగోళ్లు ఆపకుండా, రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం వెంటనే కొనుగోలు చేయాలి. రైతులు, ట్రేడర్లతో స్నేహపూరితంగా ఉంటాం. అలాగని రైతులకు అన్యాయం జరిగితే సహించం. ట్రేడర్లు ఈ విషయాన్ని ద ృష్టిలో పెట్టులో పెట్టుకుని, ప్రస్తుతం పొగాకు కొనుగోళ్లపై తలెత్తిన సంక్షోభాన్ని నివారించకపోతే చర్యలు తీసుకోవటానికీ వెనుకాడేది లేదు' అని స్పష్టం చేశారు. పొగాకు ధర పతనం కాకుండా చర్యలు తీసుకోవడంలో పొగాకు బోర్డు విఫలమైందని, జీపీఐ, ఐటీసీ వంటి సంస్థలతో సరైన సమన్వయం లేదని సీఎం అసహనం వ్యక్తం చేశారు. అత్యధిక ధర ఆశ చూపి, రైతులు పొగాకు సాగు చేసేలా చేస్తున్న కంపెనీలు, పంట చేతికొచ్చాక కనీస మద్దతు ధర కూడా కల్పించకుండా ధరలు తగ్గించి, సంక్షోభాన్ని స ృష్టించడం సరికాదన్నారు. 'హెచ్‌డీ బర్లీ పొగాకును నాణ్యత మేరకు క్వింటా రూ.12,500కు కంపెనీలు కొనాలి. జీపీఐ, ఐటీసీ తక్షణమే 20 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలును ప్రారంభించాలి. ఎంత ధరకు, ఏమేరకు కొనుగోళ్లు సాగుతున్నాయో ఈ నెల 12న నివేదిక ఇవ్వాలి. కంట్రోల్ రూమ్, వాట్సాప్ గ్రూప్ ద్వారా పొగాకు కొనుగోళ్లను పర్యవేక్షించి, రెండురోజులకోసారి అధికారులు నివేదిక ఇవ్వాలి. ప్రస్తుత సమస్యను అధిగమించేందుకు బై బ్యాక్ పాలసీ ఉండాలి. రైతులు ఇక నుంచి కంపెనీలతో బైబ్యాక్ ఒప్పందం చేసుకోవాలి' అని సీఎం అన్నారు. డిమాండ్–సప్లై ప్రకారం ధర నిర?యించి, గిట్టుబాటు ధర ఇవ్వకపోతే, రైతులు పూర్తిగా పొగాకు సాగు మానేసే పరిస్థితి వస్తే.. కంపెనీలన్నీ మూతపడతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎఫ్‌సీవీ పొగాకు ఉత్పత్తి, ప్రాసెసింగ్, ఎగుమతులను నియంత్రిస్తోందని, వైట్ బర్లీని 90్న కంపెనీలు కొనుగోలు చేశాయని, మిగిలిన హెచ్‌డీ బర్లీని కంపెనీలతో ఒప్పందం లేకుండా సాగు చేస్తున్నారని పొగాకు బోర్డు అధికారులు చెప్పారు. ఇప్పటికే 15మిలియన్ కిలోలు కొనుగోలు చేయగా, మిగతా ఉత్పత్తికి ఎగుమతి ఆర్డర్ల కోసం చూస్తున్నామని తెలిపారు. అయితే ఎఫ్‌సీవీ, వైట్ బర్లీ, హెచ్‌డీ బర్లీ 2024–25లో 1.90.456 హెక్టార్లలో సాగైతే, 450 మిలియన్ కిలోల దిగుబడి వచ్చిందని, ఇతర పంటల నుంచి రైతులు పొగాకు సాగువైపు మొగ్గు చూపడంతో ఉత్పత్తి రెట్టింపైందని అధికారులు సీఎం ద ృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. వచ్చే సీజన్‌లో అంతర్జాతీయ డిమాండ్, ధరల ఆధారంగా హెచ్‌డీ బర్లీ పొగాకు విస్తీరా?న్ని నియంత్రించేలా రైతులకు జూన్ నుంచి అవగాహన కల్పించాలని సూచించారు. కోకో పంటకూ గిట్టుబాటు ధర ఉండాలని, కిలో రూ.500కు తగ్గకుండా కోకో గింజలు కొనాలని కొనుగోలు సంస్థకు సీఎం సూచించారు. కోకో కొనుగోలులో రైతులను దోపిడీ చేస్తే సహించేది లేదన్నారు.

**తక్కువ ధరకు అమ్మిన మిర్చి రైతుల జాబితా సిద్ధం చేయండి..** మార్కెట్ యార్డుల్లో మిర్చిని అమ్మిన రైతుల జాబితాను సిద్ధం చేయాలని సీఎం మార్కెటింగ్‌శాఖను ఆదేశించారు. జాబితాలో దళారులను తొలగించి, నిజమైన రైతులు ఎంతమేరకు నష్టపోయారో గుర్తించి, వారిని మాత్రమే చేర్చాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇంకా రైతుల దగ్గర ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, సన్నరకాల ధాన్యం పండించేలా రైతుల్ని ప్రోత్సహించాలని సీఎం ఆదేశించారు.

# గస్తీ విధులు పటిష్టం చేయాలి.

**పాత నేరస్థులు పై నిఘా ఉంచాలి**
**ప్రతి రోజు గ్రామాలు సందర్శించాలి.**
**జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్.**
**టెక్కలి అర్బన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ.**

శ్రీకాకుళం,(టెక్కలి) చీఫ్ బ్యూరో మే 16:పల్లె వెలుగు

రాత్రి వేళలో గస్తీ విధులు పటిష్టం చేసి నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి సూచించారు.శుక్రవారం టెక్కలి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపిఎస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ క్రమంలో ముందుగా స్టేషన్ రిసెప్షన్ కేంద్రంలో రికార్డుల నిర్వహణ ప్రజా సమస్యలు పరిష్కార తదితర అంశాలను పరిశీలించి మహిళ సమస్యలకు ప్రాధాన్యత, ఇస్తూ పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి,వాటి దర్యాప్తు,పురోగతిపై ఆరా తీసారు.రౌడీ షీటర్లు,చెడు నడత కలిగిన వ్యక్తులపై, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి గస్తీ విధులు లను మరింత పటిష్టంగా నిర్వహించాలని అన్నారు.పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్ల్యు ను త్వరగా అమలుపరచాలన్నారు.



సమస్యాత్మక గ్రామాల పై ద ృష్టిసారించి గ్రామస్తులతో మమేకమై ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు,గ్రామ సందర్శన,దత్తత కానిస్టేబుల్, మహిళా పోలీసుల సమన్వయంతో కట్టడి చేయాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఎం .వి చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ట్రాఫిక్ నిబంధనలపై, రోడ్డు ప్రమాదం నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిరంతరం నిర్వహించాలని పలు అంశాలు పై జిల్లా ఎస్పీ సీఐ విజయ కుమార్ కు సూచనలు చేసారు.

# తిరంగా యాత్ర ర్యాలీకి పోటేత్తిన ప్రజలు



విజయవాడ చీఫ్ బ్యూరో మే 16 పల్లె వెలుగు

పహల్గాం లో ఉగ్రదాడులకు ప్రతిగా దేశ ప్రధాని మోదీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం, శత్రుదేశం తోక ముడవడంతో మన సత్తా ప్రపంచానికి చాటి చెప్పడంతో దేశ ప్రజలు చేపట్టిన దేశవ్యాప్త తిరంగ యాత్ర కు మద్దతుగా శు క్రవారం తిరంగా యాత్ర ర్యాలీని విజయవాడ నడిబొడ్డున బందర్ రోడ్ లో నిర్వహించారు. ఈ తిరంగా యాత్రకు ప్రజలు, యువత, మాజీ సైనికులు, విద్యార్థులు చేతుల్లో జాతీయ జండాలను చేపట్టి పెద్ద సంఖ్యలో హజరుకావడం వారిలోని దేశభక్తికి నిదర్శనంగా నిలుస్తుంది. తిరంగా యాత్ర ర్యాలీలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ జాతీయ నాయకురాలు పురందేశ్వరి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతినుద్దేశించి ప్రసంగించారు. నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి తిరంగా యాత్ర ప్రారంభమైంది. బందర్ రోడ్ లోని పీవీపీ మాల్, వివంతా హెూటల్ ల మీదుగా బెంజ్ సర్కిల్ కు చేరుకుంది. తిరంగా యాత్రకు మద్దతుగా సీఎం చంద్రబాబు, ర్యాలీ లో భారత మాతకు జై అంటూ నినాదాలు మిన్నంటాయి. బెంజ్ సర్కిల్ లో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పురందేశ్వరీలు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మన రాష్ట్రానికి చెందిన మురళీనాయక్ అనే సైనికుడు దేశం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టడం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. ముందుగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై దేశ సౌభ్రాత ృత్వాన్ని, సార్వభౌమత్వం చాటి చెప్పే విధంగా దేశభక్తీ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. దేశభక్తి గీతాలు వీక్షకులను ఉర్రూతలూగించాయి. జారీ చేసినవారు

# హైదరాబాద్ ఏఐజీలో రోగులను పరామర్శించిన అందాలభామలు

ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే మిస్ వరల్డ్ పోటీలకు సన్నాహాలు జరుగుతున్న వేళ, 2025 సంవత్సరానికి గాను పోటీ పడుతున్న పలువురు సుందరీమణులు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా వారు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తమ పర్యటనలో భాగంగా, మిస్ వరల్డ్ 2025 పోటీదారులు శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని ప్రముఖ ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజీ) ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో వారు ముచ్చటించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



రోగులతో మాట్లాడిన అనంతరం, వారి ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి అక్కడి వైద్యులను అడిగి వివరాలు సేకరించారు. మిస్ వరల్డ్ పోటీదారుల సందర్శన ఆసుపత్రిలోని రోగులకు, సిబ్బందికి కొంత ఉత్సాహాన్ని, మానసిక సాంత్వనను కలిగించింది.

## కల్నల్ సోఫియా ఖురేషిపై మంత్రి షా చేసిన అనుచిత వ్యాఖ్య దేశానికి ప్రమాదకరం

**నిపర్ మే 16 పల్లె వెలుగు ప్రతినిధి** ఆపరేషన్ సింధూర్ విజయవంతమైందని సంక్షిప్తంగా తెలియజేయడానికి, భారత ప్రభుత్వం ఆర్మీ కమాండర్ వ్యోమికా సింగ్‌తో పాటు సైనిక అధికారి కల్నల్ సోఫియా ఖురేషిని నియమించింది. ఈ విషయం భారతీయ కుమార్తెల వైవాహిక ఆనందానికి సంబంధించినది, కాబట్టి, ఉగ్రవాదులను నాశనం చేయడానికి, ఇద్దరు మహిళా అధికారులను సైనిక కమాండ్ బ్రీఫింగ్ కోసం ఎంపిక చేశారు. పాకిస్తాన్‌పై భారత సైనిక చర్యకు సంబంధించిన సమాచారాన్ని వారు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండేవారు. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, దేశం మొత్తం ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించింది మరియు మన దేశ కుమార్తెలు ఎవరికీ తక్కువ కాదని చెప్పింది. ఇటీవల, మధ్యప్రదేశ్‌లో, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు, గిరిజన మంత్రి కున్వర్ విజయ్ షా, మాన్పూర్‌లో జరిగిన సమావేశంలో సోఫియా ఖురేషి గురించి తప్పుడు ప్రకటన చేశారు. మరోవైపు, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రామ్ గోపాల్ యాదవ్ ఆర్మీ కమాండర్ వ్యోమిక సింగ్ గురించి కులతత్వ వ్యాఖ్య చేసి, మొత్తం దేశం యొక్క రక్షణ మరియు భద్రతపై ప్రశ్నలు లేవనెత్తారు. ఇద్దరు నాయకుల ప్రకటనలు తీవ్రంగా ఖండించదగినవి. ప్రెస్ క్లబ్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆర్గనైజేషన్ జాతీయ సమావేశంలో ఇద్దరు నాయకులపై ఖండన తీర్మానాన్ని జారీ చేస్తూ, ఈ ఇద్దరు నాయకులపై దేశద్రోహ కేసు నమోదు చేయాలని మహా అభియాన్ అధ్యక్షుడు జ్యోతి ముర్ము నుండి డిమాండ్ చేసింది. %ూజఔజీ% జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ ఖలీద్ కైస్, జాతీయ ప్రధాన కార్యదర్శి శశి దీప్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జాతీయ కార్యదర్శి సునీల్ యోగి, సయ్యద్ రిజ్వాన్ అలీ, అందరు సభ్యులతో కలిసి ఈ సంఘటనను ఖండిస్తూ ఒక తీర్మానాన్ని జారీ చేశారు మరియు భవిష్యత్తులో ఏదైనా రాజకీయ నాయకుడు లేదా ఇతర బాధ్యతాయుతమైన వ్యక్తి దీనిపై వ్యాఖ్యానించడం కనిపిస్తే, వారిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని మరియు కనీసం 6 నెలల వరకు బెయిల్ లభించని విధంగా ఈ కేసు నమోదు చేయాలని అన్నారు. సైన్యాన్ని నిరాశపరచడం మరియు వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం దేశద్రోహం కిందకు వస్తాయి, కాబట్టి, కోర్టు ఉత్తర్వు లేకుండా, అటువంటి కేసులలో (యఫ్ .ఐ ఆర్.)లు స్థానిక పోలీస్ స్టేషన్ మరియు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వారి స్వంత అభీష్టానుసారం నమోదు చేయాలి.



## డీఎస్సీకి 90 రోజులు టైమ్ ఇవ్వాలని డిమాండ్:డి.వై.యఫ్ ఐ.



**విజయవాడ పల్లె వెలుగు మే 16 ప్రతినిధి** ఏ. పీ. డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు. ప్రిపేర్ అవడానికి కనీసం 90 రోజులు సమయం ఇవ్వాలంటున్నారు. వయోపరిమితి 44 ఏళ్లకు పరిమితం చేయడంతో చాలా మంది నష్టపోతున్నారని, తెలంగాణ మాదిరి దాన్ని 47 ఏళ్లకు పెంచాలని కోరుతున్నారు. పరీక్షల్లో నార్మలైజేషన్ రద్దు చేసి జిల్లా డీఎస్సీకి 90 రోజులు టైమ్ లాగే ఓపెన్ డిగ్రీ చేసిన వారికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇవ్వాలని డిమాండ్.

## వేసవి సెలవుల్లో ఈ పనులు చేస్తున్నారా?

**అనంతపురం జిల్లా మే 16 పల్లె వెలుగు ప్రతినిధి** వి సెలవుల్లో కొందరు పిల్లలు ఆటపాటలతో, మరికొందరు స్మార్ట్ ఫోన్లతో కాలం గడుపుతుంటారు. కానీ కొన్ని పనులు చేసి ఈ హాలిడేస్ను ఎప్పటికీ గుర్తుండిపోయేలా మార్చుకోవచ్చు. కొత్త స్నేహితులను తయారు చేసుకోవడం, గేమ్స్, మ్యూజిక్, డాన్స్ వంటివి నేర్చుకోవడం, ఇంటి పనుల్లో సాయం చేయడం, కవితలు, కథలు రాయడం, నచ్చిన వస్తువులు సొంతంగా రూపొందించడం, ఏదైనా కొత్త విషయాలను నేర్చుకుంటే ఈ సమ్మర్ ఎప్పటికీ గుర్తుంటుంది.



## రంగాపురం లో జాతీయ డెంగ్యూ దినోత్సవం -అవగహన ర్యాలీ

**బేతంచెర్ల మే16( పల్లె వెలుగు**

బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనందు డాక్టర్ విజయ భాస్కర్ అధ్యర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందరరేగా డెంగ్యూ వ్యాధి పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఆర్థోవైరస్ తరగతికి చెందిన నాలుగు రకాల డెంగ్యూ వైరస్ ల వల్ల ఈ వ్యాధి వస్తుంది.ఇది మనిషి నుండి మనిషికి ఏడిస్ ఈజిప్టై దోమలద్వారా సంక్రమిస్తుంది. ఈ జాతి దోమ పైన నల్లటని, తెల్లని చారలు ఉండుటవలన దీనిని టైగర్ దోమ అనికూడా పిలుస్తారు. ఈ దోమలు ఇంటిలోపల, ఆవరణలో ఉంటాయి. పగటిపూట మాత్రమే కుడతాయి.వ్యాధి లక్షణాలు :- ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి విపరీతమైన కండరాలు,కీళ్ళ నొప్పులు కళ్ళు నొప్పులు, కంటి కదలిక తగ్గటం మరియు నొప్పి.ఒక్కొక్కసారి శరీరంలో ఎర్రటి దద్దుర్లు, చిగుళ్ళ నుండి రక్తస్రావం, అధిక దాహం, నోరు ఎండిపోవడం వంటి లక్షణాలు ఉంటాయి.డెంగ్యూ వైరస్ ఇనొక్టే అయిన దోమకాటు తరువాత, 3 నుండి 14 రోజులలో డెంగీ వ్యాధి రావచ్చు. డెంగీ వైరస్ తో ఇనొక్టే అయిన తరువాత సాధారణంగా 80% మందికి దానంతటదే తగ్గిపోతుంది. డెంగ్యూ జ్వరం నిర్ధారించడానికి రెండవ వారంలో వ్యాధి తీవ్రతను బట్టి ధ్రువీకరణ పరీక్ష మాక్ ఎలీసా పరీక్షలు బోధనా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులలో చేస్తారు. ఈ పరీక్షలో ధ్రువీకరించితేనే అది డెంగ్యూగా నిర్ధారణ అవుతుంది.

చికిత్స డెంగ్యూ వ్యాధి వచ్చిన వారికి 80% సపోర్టివ్ ట్రీట్మెంట్ తో తగ్గిపోతుంది.నివారణ చర్యలు, ఇంటిలోపల మరియు ఇంటి ఆవరణలో ఎక్కడా మూతలేకుండా కొద్దిగా నీళు ృకూడా నిల్వ ఉండకూడదు.ఇంటిలో నీరు నిల్వలు ఉన్న పాత్రలపైన మూతలు పెట్టాలి.వారానికి ఒకసారి అన్ని నీటి నిల్వలను పారపోసి, పాత్రలను శుభ్రంగా తుడిచి పెట్టుకోవాలి. ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" పాటించాలి.నీటి గుంటలు, చెరువులు, బావులు మొదలగు వాటిలో ప్రభుత్వ యంత్రాం గంతో "గంబూషియా" ?? చేపలను వేయించుకోవాలి.దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలి.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశు భ్రత పాటించాలి. దోమకాటు ఆరోగ్యానికి చేటు. కనుక సమాజంలో ప్రతి ఒక్కరూ దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.ఈకార్యక్రమంలో సూపెర్వైసర్స్ గఫార్, రాజ్యలక్ష్మి, ఫార్మసిస్ట్ ఇక్బాల్, ల్యాబ్ టెక్నీషియన్ సర్వేష్, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, ఎఎన్ఎం లోకేశ్వరి, ఆశాలు నాగేంద్రమ్మ,నాగమ్మ పాల్గొన్నారు.




## జాతీయ డెంగ్యూ దినోత్సవం- ర్యాలీ -అవగాహన.




**బేతంచెర్ల మే 16( పల్లె వెలుగు ).** జాతీయ డెంగ్యూ దినోత్సవం పై ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమంలో బేతంచర్ల పట్టణంలోని మూడవ ఆరోగ్య కేంద్రంలో, డెంగ్యూ దినోత్సవం గురించి, ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక డెంగ్యూ వ్యాధినీ ఆరీ కట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలిఅన్న దానిపై వివరణ ఇచ్చారు.ముఖ్యంగా దోమలు పుట్టరాదు- పుడితే కుట్టరాదు. దోమతెరలు వాడండి- దోమ కాటు నుండి రక్షించుకోండి. అదేవిధంగా ఈ కార్యక్రమం నందు మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని వారానికి ఒకసారి మన ఇళ్ల యందు ఉన్న నీటి తొట్టెలను కడిగి శుభ్రపరచి మరల నిర్వహించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు తరువాత ర్యాలీగా పట్టణ ఆరోగ్య కేంద్రం నుండి కోటపేట వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమం నందు పట్టణ ఆరోగ్య కేంద్రం ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రియాంక మరియు సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## డెంగీ జ్వరాలపై అవగాహన పోస్టర్ల విడుదల.



### వ్యాధి లక్షణాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి.
### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి...

**ఏలూరు,చీఫ్ బ్యూరో మే 16: పల్లె వెలుగు** డెంగీ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ముద్రించిన బ్యానర్లు,పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి శుక్రవారం ఏలూరు కలెక్టరేట్లో విడుదల చేశారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ తీవ్ర జ్వరం, కండరాల నొప్పులు,కనుగుడ్లు నొప్పులు డెంగీ లక్షణాలన్నారు.వ్యాధి లక్షణాలపై జిల్లాలోని పిహెచ్‌సిల పరిధిలో అవగాహన,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.దోమతెరలు వాడటం,ఇంటి కిటికీలకు, తలుపులకు జాలీలు బిగించుకోవాలన్నారు.తాగి వదిలేసి కొబ్బరి బొండాలు, పాత టైర్లు,ఖాళీ డబ్బాలు, పనికిరాని వస్తువులలో నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు.ఎయిర్ కూలర్లు,ఫ్లవర్ వాజ్ లు,పూల కుండీలు నీటిని తరచూ మార్చుకోవాలని అన్నారు. డ్రైనేజీలో ఆయిల్ బాల్స్ వేసుకోవాలని,మలాథియాన్ టెక్నికల్ మందును ఫాగింగు ద్వారా దోమలు నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఆర్.మాలిని, డియంవో పి.యస్.యస్. ప్రసాదు,ఏయం వో జె.గోవింద రావు,తదితరులు పాల్గొన్నారు..

## ఫేక్ ముస్లిం ఐడీతో మత విద్వేష ప్రచారం.. వ్యక్తి అరెస్ట్

**ఇండోర్ మధ్యప్రదేశ్ మే 16పల్లె వెలుగు ప్రతినిధి** ఇందోర్కు చెందిన 39 ఏళ్ల వ్యక్తిని మహారాష్ట్ర సైబర్ విభాగం అరెస్టు చేసింది. మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ఉద్దేశంతో, ముస్లిం పేరు ఉపయోగించి హిందూ దేవతల అభ్యంతరకర చిత్రాలు, అశ్లీల వీడియోలు పోస్టు చేశాడు. నకిలీ ట్విట్టర్ ఖాతాలతో అనుచిత కంటెంట్ను షేర్ చేస్తూ మతసామరస్యాన్ని భంగం చేయాలన్న కుట్రలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతని మొబైల్ నుంచి 6 ఫేక్ ఖాతాలు బయటపడ్డాయి. ఐటీ చట్టంతో పాటు, (బి. యన్.ఎస్. )సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.



## మరోసారి మానవత్వం చాటిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి





### రోడ్డు ప్రమాదంలో ఆటో దెబ్బతిన్న డ్రైవర్ భాస్కర్ కు ఒక కొత్త ఆటో ఇప్పిస్తామని భరోసా ఇచ్చిన మంత్రి భాస్కర్ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

**ఏలూరు/నూజివీడు:చీఫ్ బ్యూరో మే 16పల్లె వెలుగు** మే16:రాష్ట్ర గ ృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి చాట్రాయి మండలంలో పర్యటనకు వెళ్లి తిరిగి రోడ్డు మార్గంలో గురువారం రాత్రి వస్తుండగా నూజివీడు మండలం పోతిరెడ్డి పల్లి జంక్షన్లో రోడ్డు ప్రమాదానికి గురైన ఆటో, లారీని చూసి వెంటనే కాన్వాయిని ఆపి ప్రమాదానికి గల కారణాలు వారి వివరాలు తెలుసుకొన్నారు. ప్రమాదంలో పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జి. భాస్కర్ అటో పూర్తిగా ధ్వంసం కాగా ఆ ప్రాంతాన్ని మంత్రి క్షుణ?ంగా పరిశీలించి ఆటో డ్రైవర్ భాస్కర్ కు ధైర్యం చెప్పి అతని జీవనోపాధికి అండగా నిలుస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున కొత్త ఆటో ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అంతే గాక బి, సి.కార్పొరేషన్ నుండి కొంత ఆర్థిక సహాయం త్వరలో మంజూరు చేయించాలని స్థానిక నాయకులు అక్కినేని చందూకు సూచించారు. భాస్కర్ కుటుంబానికి ప్రభుత్వం నుండి అందే వివిధ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు, అదేవిధంగా భాస్కర్ కుటుంబానికి అండగా ఉండాలని తక్షణమే సహాయ సహకారాలు అందేలా చూడాలని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులకు మంత్రి సూచించారు. ప్రమాదంలో ఆటో ధ్వంసం అయిన పరిస్థితుల్లో తనను ఎంతో ఆప్యాయత పలకరించి ధైర్యాన్ని అందించిన మంత్రి పార్థసారథి కి ధన్యవాదాలు తెలుపు కుంటున్నానని ఆటో డ్రైవర్ భాస్కర్ తెలిపారు. తనకు అండగా నిలుస్తానని మంత్రివర్యులు భరోసా ఇవ్వడం తన కుటుంబానికి ధైర్యం కల్పించిందన్నారు.

## ఇదే జరిగితే... పాకిస్థాన్ లో తీవ్ర సంక్షోభమే!

భారత్, పాకిస్థాన్ మధ్య ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న సంబంధాలు మరింత క్షీణించే సూచనలు కనిపిస్తున్నాయి. సింధు నదీ జలాల వ్యవస్థ నుంచి తమ వాటా నీటి వినియోగాన్ని గణనీయంగా పెంచుకోవాలని భారత్ యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ చర్య కార్యరూపం దాల్చితే, దాయాది దేశం పాకిస్థాన్‌కు వెళ్లే నీటి సరఫరా భారీగా తగ్గే అవకాశం ఉంది.

# ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి కావాలి





## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు** .....ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఈ నెల 17 వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ప్రజా వేదిక, సి క్యాంప్ రైతు బజార్, స్వర? ఆంధ్ర - స్వఛ్ఛ ఆంధ్ర పార్క్ భూమి పూజ కార్యక్రమాలకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏపీ సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి పరిశీలించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజా వేదిక వద్ద చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కి సంబంధించి ప్రజల నుండి అర్జీలు తీసుకునేందుకు గాను కౌంటర్ ఏర్పాటు చేయడంతో పాటు బ్యానర్ కూడా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డ్వామా, డిఆర్డిఎ పిడి లను ఆదేశించారు..

స్టేజ్ ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాట్లు, కాన్వాయ్, విఐపి పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.. స్వర? ఆంధ్ర - స్వఛ్ఛ ఆంధ్ర పార్క్ ఏర్పాట్లను పరిశీలిస్తూ పరిసర ప్రాంతాల్లో కిందకి ఉన్న కరెంట్ తీగలను 20 అడుగుల పైకి లేపాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.... అనంతరం సి క్యాంప్ రైతు బజార్ లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ షాప్ లు అన్ని మునుపటిలాగే తెరిచి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులను ఆదేశించారు..

కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్న కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**కర్నూలు పల్లె వెలుగు** .....కర్నూలు నగరంలో ని జీ.ఆర్.సి ఫంక్షన్ హాల్ లో జరిగిన కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్న కుమార్తె వివాహ వేడుకల్లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం కళ్యాణదుర్గం ఎం.ఎల్.ఏ సురేంద్ర బాబు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎం.పి నాగరాజు తో కలిసి అనంతపురం బయలుదేరి వెళ్లారు.. అంతకుముందు ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ వద్ద రామ్మోహన్ నాయుడును ఎం.పి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# నవోదయం 2.0 కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లాను సారా రహిత జిల్లాగా ప్రకటన



**సారా తయారీలో ఉన్నవారికి ప్రత్యామ్నాయ ఉపాధి కింద రూ.13 లక్షల చెక్కును అందుచేత...**

**జిల్లాలో ఎక్కడ నాటు సారా తయారీ లేదు.. ఇకముందు కూడా ఎట్టి పరిస్థితుల్లో సారాయి తయారీ కేసు నమోదు కాకూడదు...**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**భీమవరంచీఫ్ బ్యూరో: మే 16, పల్లె వెలుగు** పశ్చిమగోదావరి జిల్లాను సారా రహిత జిల్లాగా ప్రకటించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఇప్పటివరకు వున్న సారా తయారీదారులు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల ద్వారా లబ్ధి పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నవోదయం 2.0 (నాటుసారా నిర్మూలన) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఎక్సైజ్ డిసి బి.శ్రీలత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వం సారా రహిత రాష్ట్రంగా మార్చాలని నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. మన జిల్లాలో సారా తయారీ పూర్తిగా నిర్మూలించడం జరిగిందని వెల్లడించారు. సారా తయారీ, విక్రయాలతో జీవనం సాగించేవారు ఇకపై ఆపనులు మానుకొని, ప్రత్యామ్నాయంగా ఉపాధి పొందేందుకు జిల్లా గ్రామీణాభివ ృద్ధి సంస్థ ద్వారా స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలను తయారీదారుల భార్యల పేరున ఆర్థిక సహాయాన్ని సమకూర్చడం జరిగిందన్నారు. జిల్లాలో ఐదు ప్రాంతాల్లో సారాయి తయారీ, విక్రయం ఉందని, దానిని పూర్తిగా నిర్మూలించే దిశగా 13 మంది లబ్ధిదారులను గుర్తించి ఒక్కొక్కరికి రూ.ఒక లక్ష చొప్పున చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. దీనితో పశ్చిమగోదావరి జిల్లాను సారాయి రహిత జిల్లాగా ప్రకటించుకోవడం జరిగిందన్నారు. సారా తయారీకి సంబంధించిన సమాచారాన్ని 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని, సంబంధిత టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని అధికారులకు సూచించారు. మద్యపాన అనర్థాలపై అవగాహన కలిగించేందుకు ర్యాలీలు నిర్వహించాలన్నారు. నాటుసారా తయారుచేసినా, విక్రయించినా చట్టరీత్యా నేరమన్నారు. సారాయి తయారీకి ఉపయోగించే ముడిపదార్థాలు విక్రయించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి



మాట్లాడుతూ సారా తయారీ, రవాణా, విక్రయాలు కొనసాగించేవారిపై ఇకపై కఠిన చర్యలు ఉంటాయని, తొలుత తహశీల్దారు వద్ద రూ.లక్ష పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. తర్వాత ఏడాది పాటు బెయిల్ రాకుండా పిడి యాక్ట్ నమోదు అవుతుందన్నారు. ఎక్కడైనా నాటుసారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీలత మాట్లాడుతూ జిల్లాలో సారాయి వ ృత్తిలో ఉన్న వారిని గుర్తించి ప్రత్యామ్నాయ ఉపాధిని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో సారాయి ఉనికి కలిగి ఉందని గుర్తించబడిన 5 గ్రామాల్లో ఇప్పటికే గ్రామాల్లో నాటు సారాయి నిర్మూలించడం జరిగిందన్నారు. చివరిగా 13 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల రూపాయల నమూనా చెక్కును అందజేయడం జరిగింది. జిల్లా ప్రొహిబిషన్ %ూ% ఎక్సైజ్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్ కుమరేశ్వరన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగ ప్రభు కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, సిఐ లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఈనెల 19 నుండి 28వ తేదీ వరకు ఎంతో సప్లమెంటరీ పరీక్షలు డిఆర్ఓ ఎం లక్ష్మి నరసింహం



**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 16 పల్లె వెలుగు** పదవ తరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి కేంద్రాలను సిద్ధంగా ఉంచాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీనరసింహం అధికారులను ఆదేశించారు.

**ఈనెల 19 నుండి 28వ తేదీ వరకు పరీక్షలు నిర్వహణ..** జిల్లాలో పదవతరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలలో ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పదవ తరగతి, ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో డిఆర్ఓ ఎం లక్ష్మీనరసింహం సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగే పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగుకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు 6149 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఇందుకోసం 30 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలు మే, 19వ తేదీ నుండి 24 వతేదీ వరకు జరుగుతాయని, ఈ పరీక్షలలో 1677 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు ప్రతీ పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు లు ఏర్పాటుచేయాలని, వేసవిని ద ృష్టిలో తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పదవతరగతి రెగ్యులర్, ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు 59 మంది, చీఫ్ సూపరింటెండెంట్ లను, 7 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణకు 300 మంది ఇన్విజిలేటర్లను నియమించమన్నారు. పరీక్షల సమయంలో విద్యుత్ కు అంతరాయం లేకుండా సరఫరాకు ముందస్తు ఏర్పాట్లు చూడాలన్నారు. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ సెల్ ఫోన్లు అనుమతించబడవన్నారు. ఆర్ టి సి అధికారులు పరీక్షల సమయాలకు అనుగుణంగా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలు సిసి కెమేరాల నిఘాలో ఉంటాయన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని డిఆర్ఓ ఎం లక్ష్మీనరసింహం అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈఓ యు వి సుబ్బారావు, నగరపాలక సంస్థ, విద్యుత్, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.

# గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత



**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ 1700 మంది పోలీసులతో భారీ బందోబస్తు.**

**పోలీసులు అప్రమత్తంగా ఉండాలి.**


**బందోబస్తుకు విచ్చేసిన పోలీసులకు దిశా నిర్దేశం చేసిన ... జిల్లా ఎస్పీ.**

**కర్నూలు పల్లె వెలుగు** .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కర్నూలు పట్టణంలో పర్యటించనున్న నేపథ్యంలో బందోబస్తు నిమిత్తం విచ్చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నంద్యాల చెక్ పోస్టు సమీపంలోని కేంద్రీయ విద్యాలయం కు ఎదురుగా ఉన్న మెగా సిరి ఫంక్షన్ హాల్ లో పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...కర్నూలు పట్టణంలో గౌరవ ముఖ్యమంత్రి పర్యటించే రూట్ %ూ% రూఫ్ - టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, సభ ప్రాంగణం , తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే మఫ్టీ పోలీసులు , స్పెషల్ పార్టీ పోలీసు బ ృందాలు , పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బ ృందాలతో పోలీసు అధికారులు , పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. చేయకూడనవి, చేయవలసిన వాటికి గురించి తెలిపారు. అడిషనల్ ఎస్పీలు 4 గురు , 11 మంది డిఎస్పీలు, 53 మంది సిఐలు, 101 మంది ఎస్సైలు , 383 మంది ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుళ్ళు , 680 మంది కానిస్టేబుళ్ళు , 51 మంది మహిళా పోలీసులు, 416 మంది హెూంగార్డులు, 5 సెక్షన్ల ఏ ఆర్ సిబ్బంది, 6 స్పెషల్ పార్టీ బ ృందాలను బందోబస్తు విధులకు కేటాయించారు. కర్నూలు జిల్లా ఎస్పీ తో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్ కర్నూలు రేంజ్ పరిధిలోని అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది ఉన్నారు.



# చేతికి ఉన్న వెండి గాజుల కోసం... తల్లి అంత్యక్రియల ను అడ్డుకున్న తనయుడు





**కోట్పుట్లీలో (రాజస్థాన్ )మే 16 పల్లె వెలుగు ప్రతినిధి** తల్లిని మించిన....

ఆత్మ ను మించిన అద్దం ఉన్నదా..... కానీ రోజు గడిచిన కొద్దీ విలువలు నశించిపోతున్నాయనడానికి ఇది ఒక నిరదర్శనం

**క్రింద సంఘానే ఉదాహరణ** నవమాసాలు మోసి కంటికి రెప్పలా కాపాడిన తల్లి చనిపోతే, ఆమె చేతికున్న వెండి గాజుల కోసం గొడవకు దిగాడో కొడుకు. ఈ ఘటన రాజస్థాన్లోని కోట్పుట్లీలో జరిగింది. తల్లి మరణంతో శోకసంద్రంలో మునిగిపోవాల్సిన కొడుకులు.. ఆమె నగల కోసం వాగ్వాదానికి దిగారు. గొడవ పెరగడంతో ఓ కొడుకు తన తల్లి చితిపై పడుకుని గాజులివ్వాలని డిమాండ్ చేశాడు. తల్లి బంధం కంటే డబ్బులే ఎక్కువైపోయాయని జనాలు ఫైరవుతున్నారు.

# ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డా.పి.శాంతి కళ

**కర్నూలు పల్లె వెలుగు** ....జాతీయ డెంగ్యూ దినోత్సవసందరమేుగా పట్టణ ఆరోగ్య కేంద్రము శ్రీరాం నగర్ నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డా.పి.శాంతి కళ ఆధ్వర్యములో అవగాహన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 16 వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవం జరుపుకొంటున్నామని అందులోభాగంగా ఈ సంవత్సరం " పరిశీలించండి %--% శుభ్రం చేయండి %--% మూతలు పెట్టండి " అను నినాదంతో నివారణ మరియు నియంత్రణ చర్యలు వివిధ శాఖల సమన్వయము తో చేపడుతున్నామని వారు తెలిపారు.

**వ్యాధి లక్షణాలు:-** ఉన్నట్టుండి జ్వరం ఉద ృతంగా వచ్చుట ,తలనొప్పి అధికముగా రావడం,కంటిలోపల నొప్పి కంటి కదలికలను తగ్గడం, కన్ను కదలినప్పుడు నొప్పి ఎక్కువ అగుట,కండరాలు, కీళ్ల నొప్పి కల్గుట,వాంతి అగునట్లు భ్రాంతి కల్గుట,నోరు ఎండిపోవుట, ఎక్కువ దాహం కావడం.వ్యాధి వ్యాపించే విధానం:- ఈ వ్యాధి ఆర్బో వైరస్ వలన సంక్రమించును,ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి ఏడిస్ ఈజిప్టై అనే దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందును,ఈ దోమలు పగలు కుట్టును,ఈ రకమైన దోమలు మన ఇంటి పరిసరాలలో నీరు నిలుచుటకు అవకాశం ఉండి, ఆ నీరు కనీసం వారం రోజులు నిల్వ ఉన్నచో ఈ దోమలు వ ృద్ధి చెందును. ఈ దోమలు గ్రుడ్డు పెట్టి పెరుగుటకు ఈ క్రింద తెలిపిన వస్తువులు / పరిసరాలు అనుకూలమైనవి.ఎయిర్ కూలర్స్, రెఫ్రిజిరేటర్స్ గల డ్రిప్ ఫ్యాన్, పూల కుండిలా క్రింద గల శాసర్లు, బయట పెట్టిన టైర్లు, మూతలు పెట్టని నీరు, నిల్వ చేసే తొట్టీలు, కుండీలు, పౌంటెన్స్, ఖాళీ డ్రమ్ములు, సన్ షేడ్స్ పై నిల్చిన వాన నీరు.





**నివారణ చర్యలు:-**దోమ తెరలు వాడడం,పొడుగు గల దుస్తులు ధరించడం,నీరు నిల్వ లేకుండా చేసుకోవడం.

డే డ్రై డే పాటించడం. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఉమా , వైద్యాధికారి రాజా నందిని , డిప్యూటీ డెమో చంద్రసేఖర్ రెడ్డి , ఆరోగ్య విద్యాభోదకురాలు పద్మావతి ,లక్ష్మీదేవి , ప్రాజెక్సనిస్ట్ ఖలీల్ , ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం



**అనంతపురం జిల్లా మే 16 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేష్ కు కనివినీ ఎరుగని రీతిలో స్వాగతం ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో భారీ గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. జై నారా లోకేష్ అంటూ నినాదాలు చేశారు. వందలాదిగా కార్యకర్తలు తరలిరావడంతో తపోవనం సర్కిల్ లో సందడి నెలకొంది. అనంతరం ఇటీవల మరణించిన జకీవుల్లా ఇంటికి వెళ్లి మాజీ ఎంపీ సైఫుల్లాను మంత్రి లోకేష్ పరామర్శించారు.

# బీట్ ది హీట్” స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అందర్నీ భాగస్వాములను చేయండి

## -టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. మే 16 . పల్లె వెలుగు ):ఈనెల 17వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వరా?ంధ్ర - స్వఛ్ఛ ఆంధ్రలో భాగంగా ఈ మాసం “బీట్ ది హీట్” (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, తహాశీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నుండి స్వరా?ంధ్ర - స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమ పటిష్ట అమలుపై జిల్లాధికారులు, సంబంధిత మండల అధికారులతో కలెక్టర్ టెలికానారేన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వరా?ంధ్ర - స్వఛ్ఛ ఆంధ్రలో భాగంగా “బీట్ ది హీట్” (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జనవరి మాసం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన స్వరా?ంధ్ర - స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను, థీమ్ లో పేర్కొన్న అంశాలను ప్రతి కార్యాలయంలో గోడకు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జనవరి మాసంలో నూతన సంవత్సర క్లీన్ స్టార్ట్, ఫిబ్రవరి మాసంలో సోర్స్-రిసోర్స్, మార్చి మాసంలో “సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం - పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం”, ఏప్రిల్ మాసంలో ఈ-చెక్ కార్యక్రమాల ద్వారా పరిశుభ్రత చర్యలు చేపట్టామన్నారు. ఈ మే మాసంలో “బీట్ ది హీట్” (వేడి ప్రభావాలను తగ్గించే అంశంపై) కార్యక్రమంలో అందరూ భాగస్వాములై ప్రభుత్వం జారీ చేసిన ప్రతిజ్ఞను ప్రజలందరి చేత చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.వేడి ప్రభావాలను తగ్గించడానికి ట్రాఫిక్ కూడళ్లు, మార్కెట్లు, బస్ స్టాప్‌లు, మతపరమైన ప్రదేశాలు, ఇతర పబ్లిక్ కాంగ్రిగేషన్ పాయింట్‌ల వద్ద షేడెడ్ నెట్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భవనం వేడిని తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి రూఫ్‌టాప్ గార్డెనింగ్, ప్లాంటేషన్ కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు. ఇండోర్ ఉషో?గ్రతలను తగ్గించడానికి ప్రభుత్వ కార్యాలయాలు, గ ృహాల పైకప్పులపై సోలార్-రిఫ్లెక్టివ్ వైట్ పెయింట్‌లు వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నీటి సంరక్షణ కోసం పాఠశాలలు, కార్యాలయాలు మరియు ప్రభుత్వ భవనాలలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్ల వెంబడి, పాఠశాల ప్రాంగణాలు, ఉద్యానవనాలు, బహిరంగ ప్రదేశాలలో చెట్ల పెంపకం డ్రైవ్‌లను నిర్వహించాలన్నారు. సీనియర్ సిటిజన్లు, పిల్లలు మరియు బహిరంగ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించి, హీట్ స్ట్రోక్‌ల నివారణ మరియు ప్రథమ చికిత్సలపై అవగాహన కల్పించాలన్నారు. జంక్షన్లు, ఉద్యానవనాలు, ఆలయ పరిసరాలలో పక్షులు మరియు విచ్చలవిడి జంతువుల కోసం నీటితో నింపిన మట్టి గిన్నెలను ఏర్పాటు చేయాలన్నారు. వేడిని తగ్గించడం, పారిశుద్ధ్యం మరియు ప్రజా సంక్షేమంలో నిమగ్నమై ఉన్న ఫ్రంట్‌లైన్ కార్మికులు, వాలంటీర్లు, ఎస్ హెచ్జి లు మరియు ఎన్ జీవో లు అందించిన సహకారాలను గుర్తించి బహుమతులను అందజేయాలన్నారు. పునరుత్పాదక శక్తి, వ్యర్థాల నిర్వహణ, వాతావరణంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దీర్ఘకాలిక పర్యావరణ స్ప ృహను పెంపొందించడానికి ఉపశమనాన్ని కలగజేయలన్నారు. ప్రభుత్వ భవనాలు, కమ్యూనిటీల కోసం ఎకో-కూల్ రూఫ్ టెక్నాలజీల వినియోగంతో పాటు సమ్మర్ డ్రైవ్‌లలో పబ్లిక్, ఇన్‌స్టిట్యూషనల్ ఈవెంట్‌లలో సింగిల్



యూజ్ ప్లాస్టిక్‌లను నిషేధించి, పునర్వినియోగ బాటిళ్లను ప్రోత్సహించాలన్నారు. పిల్లలలో వాతావరణ అవగాహన కలిగించడానికి “బీట్ ది హీట్” థీమ్‌పై పాఠశాల పోటీలు (డ్రాయింగ్, పోస్టర్-మేకింగ్, వ్యాసాలు) నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ మరియు గ ృహ స్థాయిలలో స్వయంగా చేసే పద్ధతులతో సహా నీటి సంరక్షణ అవగాహన ప్రచారాలను ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, ఆటోలు మరియు వాట్సాప్ ల ద్వారా హీట్‌వేవ్ అవేర్‌నెస్ పోస్టర్‌లు మరియు ఆడియో సందేశాలను ప్రచారం చేయాలన్నారు. ట్యాంకులను రీఫిల్ చేయడం, షేడెడ్ ఎన్‌క్లోజర్‌లను నిర్ధారించడం మరియు వాటి పరిస్థితిని పర్యవేక్షించడానికి పశు వైద్య బ ృందాలను చేర్చడం ద్వారా గ్రామీణ మరియు పెరి-అర్బన్ ప్రాంతాలలో పశువుల కోసం నీరు ఉండేలా చూడాలన్నారు.

# ఆదివారం కళారాధన సర్వసభ్య సమావేశం

**-కళాకారులు, కళాభిమానులు అందరికీ సభ్యత్వ ఆహ్వానం**
**-నూతన కార్యవర్గ ఎన్నిక**
**-కళారాధన రజతోత్సవ కార్యక్రమాల వార్షిక ప్రణాళిక**




నంద్యాల ప్రతినిధి. మే 16 . పల్లె వెలుగు ):కళారాధన సాంస్క ృతిక సంస్థ నంద్యాల సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో నిర్వహించ బడుతుంది. కళారాధనలో కొత్తగా చేరదలిచిన కళాకారులు,కళాభిమానులు ఈ సమావేశంలో సభ్యత్వం తీసుకునే అవకాశం ఉంటుంది. సభ్యత్వ రుసుము లేదు.ఈ సర్వసభ్య సమావేశంలో కళారాధన రానున్న రెండు సంవత్సరాల కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది.కళారాధన స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందరరేగా ఈ నెల నుండి వచ్చే సంవత్సరం ఏప్రిల్ వరకు సంవత్సరం పాటు రజతోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి ఏటా నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాలు కళా సాధన, ఆగస్టులో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే మాత ృభూమికి కళార్చన కార్యక్రమాలతో పాటు రాష్ట్రస్థాయి లో నాటకోత్సవాలు, చిత్రలేఖన చిత్రకళ ప్రదర్శనలు, శాస్త్రీయ సంగీత న ృత్య ఉత్సవాలు, కవి సమ్మేళనం అష్టావధానం భువన విజయం వంటి సాహితీ కార్యక్రమాలు భారీ స్థాయిలో నిర్వహించడానికి ఈ సర్వసభ్య సమావేశంలో ప్రణాళిక రూపొందించడం జరుగుతుంది. కళారాధన సభ్యులు, కళాకారులు, కళాభిమానులు ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా ఆహ్వానిస్తున్నాము. డాక్టర్ మధుసూదనరావు. అధ్యక్షులు.
డాక్టర్ రవి క ృష్ణ ప్రధాన కార్యదర్శి. ఎస్.ఆర్ . ఎస్.ప్రసాద్, రవి ప్రకాష్, శ్రీకాంత్ కార్యనిర్వాహక కార్యదర్శులు.

## కేంద్ర రైల్వే సహాయ మంత్రిని కలసిన ఎమ్మెల్యే సునీత



రాప్తాడు అనంతపురం జిల్లా మే 16 పల్లె వెలుగు ప్రతినిధి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న అనంతపురంలోని ఎమ్మెల్యే పరిటాల సునీత నివాసానికి విచ్చేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే పరిటాల సునీత కేంద్ర మంత్రిని ఆహ్వానించారు. అనంతరం వారు ఇరువురు పలు రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





**వేంపల్లి మండలంలో గ్రామీణ ఉపాధి హామీ పనులను,ఉద్యాన పంటలను, నీటి నిల్వ కుంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

వైయస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో, మే 16 :పల్లె వెలుగు మెరుగైన జీవనోపాధి కోసం ఉపాధి హామీ పనులను వ్యవసాయ అనుబంధంగా వినియోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు.శుక్రవారం వేంపల్లి మండలంలో ఉద్యాన పంట పొలాలను,ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా వేంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విస్త ృతంగా పర్యటించి కాలి నడకన వెళ్లి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులను ఆయన పరిశీలించారు. కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ప్రభుత్వ నుంచి అందుతున్న పథకాలు,ఉపాధి హామీ కూలీల వేతనాలు, పని వేళలు, రోజుకు ఎంత మేరా పని చేస్తున్నారన్న తదితర విషయాలపై కూలీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. తమకు రోజుకు రూ.290 నుంచి రూ.300 వరకు కూలి వస్తున్నట్లు వారు తెలిపారు. ఈ విధంగా వస్తున్న డబ్బులతో తమ కుటుంబాన్ని పోషించుకొంటున్నామని చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ స్థానికంగా చేపడుతున్న ఉపాధి హామీ పనులను వినియోగించుకొని మెరుగైన జీవనోపాధి పొందాలని సూచించారు. ఉద్యాన పంటలైన చీని, నిమ్మ తోటలను,నీటి నిల్వ కుంటలను (వాటర్ హార్వెస్టింగ్ పాండ్స్) పరిశీలించారు.అక్కడి రైతులను వారి సమస్యలను తెలుసుకున్నారు.రైతులు పంట పొలాలకు ఎలాంటి ఎరువులు, ఎలాంటి విత్తనాలు వాడుతున్నారని రైతులను అడిగితెలుసుకున్నారు.పంటల సాగు, ఖర్చులు, మార్కెటింగ్, ఆదాయం, సాగునీరు తదితర వివరాలను ఆరా తీశారు. ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులకు మరింత ప్రోత్సాహం అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు పంటల సాగుపై చర్చలు నిర్వహించాలన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచారం పరిజ్ఞానం అందించాలన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించి క్షేత్ర స్థాయి సమస్యలకు తక్షణం పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ఇడుపులపాయలోని ట్రిబుల్ ఐటీ క్యాంపస్ లో పర్యటించి డైరెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మౌలిక వసతులు, విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు.అనంతరం నెమళ్ళ పార్కును సందర్శించారు. అనంతరం పవిత్ర గండి పుణ్య క్షేత్రంలోని ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.ఆలయ పర్యవేక్షకులు అర్చకులు ఆయనకు పూర?కుంభం తో స్వాగతం పలికారు. పూజా కార్యక్రమం నిర్వహించి అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందచేశారు అనంతరం చక్రాయిపేట తహసిల్దార్ ఆఫీస్ లో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, డ్వామా పిడి ఆదిశేషారెడ్డి,ఆర్డబ్ల్యుఎస్ ఎస్.ఈ. ఏడుకొండలు మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు





## 18న జెవివి మండల మహాసభను విజయవంతం చేయండి.

**జనవిజ్ఞానవేదిక జిల్లాఉపాధ్యక్షుడు కొక్కంటి పోలయ్య**



మద్రిపాడు మే 16 పల్లె వెలుగు ఈనెల 18న ఆదివారం జనవిజ్ఞాన వేదిక మండల మహాసభ మండల కేంద్రమైన యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కంటి పోలయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిధులుగా జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ జి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కె శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి చక్రపాణి హాజరవుతారన్నారు. ఈ మహాసభలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా మండల నూతన కమిటీని కూడా ఎన్నుకోనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని జనవిజ్ఞాన వేదిక సభ్యులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కంటి పోలయ్య కోరారు.

## నంద్యాలలో జరిగే “తిరంగ ర్యాలీకి” అందరికీ ఆహ్వానం



నంద్యాల ప్రతినిధి. మే 16 .పల్లె వెలుగు): ఎమపాకిస్థాన్ పై భారతదేశం జరిపిన “ఆపరేషన్ సిందూర్” విజయవంతమైన నేపథ్యంలో యుద్ధంలో పాల్పంచుకున్న త్రివిధ దళాలకు క ృతజ్ఞతాభివందనాలు తెలుపుతూ నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో ఈనెల 18.05.2025 ఆదివారం ఉదయం 8:00 గం.లకు నంద్యాల పట్టణంలోని టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి గాంధీ చౌక్ వరకు మూడు రంగుల జాతీయ జెండాలతో “ తిరంగ ర్యాలీ “ జరుగనుంది. సైనిక కుటుంబ సభ్యులు, మాజీ సైనికులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, రైతులు, అన్ని శాఖల అధికారులు, కుల, మత, సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాలు, ఎన్డీయే కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, సోసియల్ మీడియా ప్రతినిధులందరూ స్వచ్ఛందంగా ఈ తిరంగ ర్యాలీలో పాల్గొని యుద్ధంలో పాల్పంచుకున్న త్రివిధ దళాల సైనికులకు క ృతజ్ఞతలు, అమరులైన సైనికులకు ఘన నివాళులు అర్పించాలని మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము.

## అమిలినేని ఇంట పెళ్లి సందడి



క్యాణదుర్గం అనంతపురం జిల్లా పల్లె వెలుగు ప్రతినిధి కళ్యాణదుర్గం టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కూతురు శ్రీచరిత వివాహ సంబరాలు అంబరాన్ని అంటాయి. మేష లగ్నం శుభ సమయాన శ్రీచరిత, రాహుల్ ఆదిత్యల జంట ఒక్కటయ్యారు. అనంతపురంలో జరిగిన ఈ వేడుకకు జిల్లా ప్రజాప్రతినిధులు, టీడీపీ కార్యకర్తలు తరలివచ్చి.నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇవాళ మధ్యాహ్నం మంత్రి నారా లోకేశ్ పెళ్లికి వచ్చి కొత్త జంటను ఆశీర్వాదం ఇచ్చారు.

# చల్లా విఘ్నేశ్వర రెడ్డి అరెస్టు

### అరెస్ట్ ను ఖండించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగానే విఘ్నేశ్ రెడ్డి అరెస్ట్.. మాజీ ఎమ్మెల్యే

బనగానపల్లె మే 16 పల్లె వెలుగు కోవెలకుంట్ల మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చల్లా రామక ృషా?రెడ్డి పెద్ద కుమారుడు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డిని శుక్రవారం బనగానపల్లె పోలీసులు అరెస్ట్ చేసి బేతంచర్ల లోని స్టేషన్కు తరలించారు. చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి పై అవుకు చెందిన రామనాయక్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు అవుకు పట్టణంలో గురువారం జరిగిన చెన్నకేశవ స్వామి రథోత్సవం సందరరేగా రామా నాయక్ అతని కుమారుడు



చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా రామనాయక్ వివాదంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు అవుకు పోలీసులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి పై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి శుక్రవారం అరెస్ట్ చేశారు

**అరెస్టును ఖండించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని** చెల్లా విఘ్నేశ్వర రెడ్డి అరెస్టును బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. బేతంచర్ల పోలీస్ స్టేషన్ కు చేరుకొని చల్లా విఘ్నేశ్వ రెడ్డిని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తుందని అందులో భాగంగా బనగానపల్లెలోనే ఇప్పటివరకు వందమంది వైసిపి నాయకులు కార్యకర్తలను అరెస్టు చేసి జైలుకు పంపించారని ఇది ఎంత మాత్రం సమంశం కాదన్నారు. ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదని జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసిపి తిరిగి అధికారంలోకి వస్తుందని అప్పుడు అందరి లెక్కలు తేలుస్తామని అన్నారు. బీసీ జనార్దన్ రెడ్డి సూచన మేరకే విఘ్నేశ్వర్ రెడ్డి అరెస్టు జరిగిందని ఎంత మాత్రం సమంజశం కాదని తెలుగుదేశం పాలనకు వత్తాసు పలుకుతున్న అధికారులు గుర్తించాలని అన్నారు.



# రీ సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ ను తనిఖీ చేసిన.. నంద్యాల ఇన్ స్పెక్టర్ ఆఫ్ సర్వే ,టీ.యం.యం.కృష్ణకుమార్

**జూపాడు బంగ్లా మే 16 పల్లె వెలుగు** మండల పరిధిలోని మండ్లేము గ్రామంలో భూముల రీ సర్వే మే 8వ తేదీ నుండి జరుగుచున్నది . మండ్లెం గ్రామంలోని బ్లాక్ నెం.1, సర్వే నెంబరు 518 భూమి దగ్గరికి వచ్చి నంద్యాల జిల్లా ఇన్ స్పెక్టర్ ఆఫ్ సర్వే టీ . యం.యం.కృష? కుమార్ రీ సర్వే గ్రౌండ్ ట్రూథింగ్ పనులను తనిఖీ చేశారు గ్రామ సర్వే టీము కచ్చితంగా ఎఫ్ఎంబి, గ్రామ అడంగల్ , 45 కాలమ్స్ స్టేట్ మెంట్ మరియు రైతుల వివరములు గల రిజిష్టర్ తీసుకొని ప్రతి రోజూ సర్వే కొరకు హాజరుకావాలని తెలియజేశారు. సర్వే జరిగిన పిదప రైతుల భూమి యొక్క అనుభవ విస్తీర?ములు రైతులకు అక్కడే తెలియజేయాలని ఎక్కువ తక్కువ విస్తీర?ములు వచ్చినపుడు వారి హక్కు పత్రాలను పరిశీలించాలన్నారు.విస్తీర?ం లో తేడాలు వచ్చినపుడు రైతులు సంతృప్తి చెందకపోతే మొబైల్ మేజిస్ట్రేట్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలియజేశారు. ప్రతి రోజు 35 ఎకరాలు ఖచ్చితంగా సర్వే జరుపవలెనని సర్వే బృందాలను ఆదేశించి ఉన్నారు. మండలం మొత్తంలో 7 టీముల ద్వారా భూముల రీ సర్వే జరుతున్నందున ప్రతి టీం 35 ఎకరాలు గ్రౌండ్ ట్రూథింగ్ చేసి జూన్ 6వ తేదీకి పూర్తి చేయాలని తెలియజేశారు. రైతులకు వారం రోజుల ముందే నోటీసులు పంపిణీ చేయాలని , రైతులు సర్వే కొరకు భూమి మీదికి హాజరైనట్లుగా చూడలని, హాజరైన రైతుల సంతకాలు తీసుకోవాలని ఆన్నారు. అనంతరం రీ సర్వే బృందాలు అన్నింటిని కలిపి మండ్లేము గ్రామ సచివాలయం నందు మీటింగ్ ఏర్పాటు చేసి వీఆర్వోలకు, గ్రామ సర్వేయరు లకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ నిబంధనలు మార్గదర్శకాల (%బూ్రా% )ప్రకారం ఖచ్చితత్వం తో పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహాశీల్దారు జి. నాగన్న, మండల సర్వేయరు %ణ%. అతీఫ్, గ్రామ రెవెన్యూ అధికారులు ఈశ్వరయ్య, బాలకృష?, ప్రవీణ్, గ్రామ సర్వేయరులు,పెద్ద బాబు, ఉమదేవి, కుమార్ , ఇందిర, సామాన్న, మాధన్ , కిషోర్, సభియ, భాష, జయలక్ష్మి, దివ్య తేజ,తేజస్విని, నవీన్ లు గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.



# శిరివెళ్లలో ముమ్మరంగా కాలుష్య నివారణ చర్యలు



## ఈఓ అశ్విని కుమార్

**శిరివెళ్ళ :** మండల కేంద్రం లోని శిరివెళ్ల ప్రధాన రహదారి పెద్దమ్మ మోరి నుండి రుద్రవరం వైపు వెళ్లే రహదారికి ఇరువైపులా మరియు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే దారి అంతర్గత సీసీ రోడ్లకు ఇరువైపులా ఉన్నటువంటి డ్రైనేజీ కాలువల్లో కాలుష్య నివారణ చర్యలు చేపట్టినట్లు ఇఓ అశ్వని కుమార్ తెలిపారు. డ్రైనేజీ కాలువల శుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టి మురికీ నీటిని చెత్త చెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల ఉత్పత్తి నియంత్రణకు పారిశుద్ధ్య రసాయనిక మందులు స్ప్రే చేసినట్లు ఇఓ అశ్వని కుమార్ పేర్కొన్నారు. వెంకటేశ్వరపురం వెళ్లే రాస్తా ప్రక్కన ఉన్న స్మాల్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద పేరుకుపోయిన మురికి నీటిని చెత్తాచెదారాన్ని డ్రైనేజీ నీటిని తొలగించి క్లోరినేషన్ చేసినట్లు తెలిపారు. ఈ సందరరేగా పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత ఆరోగ్య భద్రత గురించి ప్రతి ఒక్క కుటుంబం అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి పగిసరాలని ఇంటి సమీపంలోని వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ ఇఓ అశ్వని కుమార్ తెలిపారు

# మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయరండి



**కడప ఇంచార్జ్ పల్లె వెలుగు మే 16** ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడప జిల్లా పబ్బాపురం వద్ద జరగనున్న మహానాడు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జరుగుతున్న ఏర్పాట్లను ఈ రోజు పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి , కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష? చైతన్య రెడ్డి కలిసి పరిశీలించారు. ప్రాంగణంలోని మైదాన అభివృద్ధి, వేదికలు, సాంకేతిక ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లపై సమీక్షించగా, ఆయా ఏర్పాట్లు సమయానికి పూర్తి కావాలని, కార్యక్రమం గౌరవంగా, సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచనలు ఇచ్చారు. “మహానాడును ప్రజల ఆకాంక్షలకు, పార్టీ కార్యకర్తల ఉత్సాహానికి తగిన విధంగా విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఏర్పాటును సమగ్రంగా పర్యవేక్షిస్తున్నాము. పార్టీలో ప్రతి కార్యకర్తకు గౌరవం ఉంటుంది, ప్రజల ఆకాంక్షలకు ముఖ్యమైన ప్రాధాన్యత ఇస్తాం,” అని రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన మునిసిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 16** ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక శ్రీ కృష? దేవాలయం నందు వివేకానంద కాలనీ వాస్తవ్యులు కాసారపు వారి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునిసిపల్ వైస్-చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షులు దార్శల గురునాథ్ రెడ్డి పాల్గొనటం జరిగింది.



## వివాహం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆదిమూలపు సతీష్ హర్షవర్ధన్ రెడ్డి



**సి బెళగల్ పల్లెవెలుగు మే 16** సి బెళగల్ మండలం కంబదహాల్ గ్రామంలో మాబు సుభాని కుమారుడి ఆహ్వానం మేరకు వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన మాజీ కుడా చైర్మన్, కోడుమూరు నియోజవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ నూతన దంపతులను ఆశీర్వదించి నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖరెడ్డి వెంకటేష్,రామాంజనేయులు,వైస్సార్సీపీ సోషల్ మీడియా కన్వీనర్స్ %ఖ%. గణేష్, %దీ%.మల్లి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ జాతిపిత పేరుతో గుంటూరులో ఉన్న జిన్నా టవర్ పేరు మార్చాలి

### శివసేన రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు



**గుంటూరు, మే 16.పల్లె వెలుగు** పహల్గామ్ ఉగ్రదాడుల నేపధ్యంలో ఆపరేషన్ సింధూర తో పాకిస్తాన్ పై యుద్ధం చేసి ప్రాణాలు త్యాగము చేసిన వీరజవాన్లని యావత్ దేశము స్మరిస్తూ నివాళులు అర్పిస్తున్న సందర్భంలో గుంటూరులో జిన్నా టవర్ విషయంలో శివసేన పార్టీ నేతలు మండిపడుతున్నారు. జిన్నా టవర్ పేరును అమరజవాన్ల స్మారక స్తూపంగా మార్చాలని ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వాన్ని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహారావు డిమాండ్ చేసారు. అఖండ భారతాన్ని ముక్కలు చేసి పాకిస్థాన్ దేశం కోసం కృషి చేసి భారతదేశ విభజనకు కారణమై దేశవిభజన సమయంలో అనేక మంది భారతీయులు ఊచకొతకు కారణమై ఈరోజు కూడా భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య విభేధాలు కొనసాగుతునే ఉన్నాయని దానికి కారణం మహమ్మద్ అలీ జిన్నానే అని అన్నారు. భారతదేశంలో ఆయన ఒక్కరి ప్రవృత్తి మూలంగా ఇవాల్టికి కూడా పాకిస్తాన్ భారతదేశాన్ని శత్రుదేశంగా భావిస్తోందనీ ఇలాంటి దేశ ద్రోహి పేరు గుంటూరులో గుంటూరు సెంటర్ కు ఉంచడం భావ్యం కాదని నరసింహారావు అన్నారు. టవర్ కు జిన్నా పేరు తీసివేసి మిస్సైల్ మాన్ డాక్టర్..అబ్దుల్ కలాం పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.లేనిపక్షంలో టవర్ ని హిందూ సంఘాలతో కలిసి కూల్చి అమరజవాన్ల స్మారక స్థూపము నిర్మిస్తామని హెచ్చరించారు.

## విద్యుత్ చౌర్యం కేసు నమోదు

**పల్లె వెలుగు శిరివెళ్ల :**

మండల కేంద్రంలోని 40వ జాతీయ రహదారి ప్రక్కన ఓ అక్రమ నిర్మానానికి అక్రమంగా తీగలకు కనెక్షన్ ఇచ్చుకొని విద్యుత్ చౌర్యానికి పాల్పడిన ట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ మీటర్ లేకుండా కరెంటును వినియోగించుకున్నందుకు ఉన్నతాధికారులు కేసు నమోదుకు ఆదేశించారని తెలిపారు. సంబంధిత విద్యుత్ శాఖ లైన్మెన్ విద్యుత్ సౌర్యం గురించి తనకు తెలియదని తాను బిల్ రికవరీ పై విధులలో ఉన్నానని సమాధానం మరోపక్క గ్రామపంచాయతీ అప్రూవల్ అనుమతి పొందకుండానే నిర్మాణం చేపట్టినట్లు గ్రామపంచాయతీ తరపున నోటీసులు జారీ చేయనున్నట్లు సమాచారం.

## కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు



**జూపాడుబంగ్లా మే 16 పల్లె వెలుగు** మండలంలో కౌలు వ్యవసాయం చేసే కౌలు రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందరరేగా వ్యవసాయ అధికారి కృషా?రెడ్డి మాట్లాడుతూ కౌలు కార్డుల ద్వారా కౌలు రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. విత్తనాలు ,ఎరువులు, వ్యవసాయ పరికరాలలో, సబ్సిడీలు ప్రభుత్వం, నుండి పంట నష్ట పరిహారాలు, పంట రుణాలు, బీమా తదితర ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. కౌలు రైతులందరూ కౌలు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. యజమానిలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని భూ యజమాని కౌలు రైతు ఇద్దరికీ ప్రయోజనం చేపడుతుందని చెప్పారు. కౌలు ధ్రువీకరణ పత్రాల కోసం సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ప్రస్తుతం వ్యవసాయంలో కౌలు రైతు పాత్ర కీలకంగా మారిందని అందువలన కౌలు రైతు తక్షణం గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయం పై అవగాహన



**జూపాడుబంగ్లా మే 16 పల్లె వెలుగు** మండల పరిధిలో పారుమంచాల గ్రామంలో శుక్రవారం గ్రామ సచివాలయంలో పకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పకృతి వ్యవసాయం ఎంటీ. అయ్య స్వామి. డి ఎం ఎం టి. బాలస్వామి హాజరై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.పకృతి వ్యవసాయం ప్రతి రైతు ఒక ఎకరా పొలంలో నవధాన్యాలు చిరుధాన్యాలు ఎండాకాలంలో దుక్కుల్లో చల్లి మొల్లసిన తరువాత వాటిని సేద్యపు చేసుకొని పంటలు వేసుకుంటే మంచి ఫలితాలు రైతులకు వస్తాయనీ అందుకు రైతులు ఎక్కువ డబ్బులు పెట్టి ఎరువులు వాడకుండా తక్కువ ఖర్చుతో పకృతి వ్యవసాయం జీవామృతంతో ఎక్కువ ఫలితాలు సాధించుకోవడం జరుగుతుందని అందుకు రైతులందరూ పకృతి వ్యవసాయం వైపు ముగ్గు చూపాలని వారు రైతులను కోరారు. అనంతరం గ్రామ సచివాలయం నుంచి ర్యాలీ నిర్వహించి ఈ కార్యక్రమంలో రైతు భరోసా బాషా సారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం కర్ణ వివో ఏ సావిత్రి ఫీల్డ్ అసిస్టెంట్ చింతలయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కొలనుభారతిదేవి ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు



**కొత్తపల్లి పల్లె వెలుగు** మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కొలనుభారతి దేవి ఆలయంలో భక్తులు సరస్వతీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసుకొన్నారు. వేసవి సెలవులు కావడం విశ్వవసు నామ సంవత్సరం వైశాఖమాసం శుక్రవారం మూల నక్షత్రం సందరరేగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకం. కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతీవంటి విశేషపూజ క్రతవులను నిర్వహించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వారి చిన్నారులకు కుటుంబ సమేతంగా ఆలయ పురోహితులు శ్రీనివాస శర్మ బీజాక్షరాలు దిద్దించి అక్షరాభ్యాస కార్యక్రమాలు చేశారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు హాజరుకావాలి

**కొత్తపల్లి నంది పత్రిక:** నేడు నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఎంపీడీఓ మేరి శుక్రవారం తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం సమావేశభవనం నందు ఎంపీపీ కుసుమలత ఆధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.మండల సమస్యలు, అభివృద్ధి పనులపై సమీక్షనిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఏ అధికారికి గాని, ప్రజాప్రతినిధికి మినహాయింపు లేదని చెప్పారు.

## ఆహారం ఆరోగ్యం - ఆహారం ఔషధం

**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ) మే 16 :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదలుపెట్టినటువంటి జెడ్ బి ఎన్ ఎఫ్ పద్ధతులు ఆచరిస్తున్నటువంటి రైతుల పంటలను కుప్పం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , సురేష్, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభోత్సవం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో రైతుల కూరగాయలు, ఆకుకూరలు పండ్లు, ఆహార ఉత్పత్తులు ప్రదర్శన రూపంలో పెట్టారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశానుసారం ప్రజలకు ఆహారమే ఆరోగ్యం,ఔషధం అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కుప్పం నియోజకవర్గంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కృష్ణని అభినందించారు. ప్రకృతి వ్యవసాయదారుడు కృష్ణమూర్తిని సూర్తిగా తీసుకొని ప్రకృతి వ్యవసాయం సాగించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ వ్యవసాయ అధికారి అమృతవల్లి స్టేట్, జిల్లా మార్కెటింగ్ టీం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, రైతులు హాజరయ్యారు.



# ప్రతి ఒక్కరిలో స్వఛతేపై, పచ్చదనం పెంపొందించుటపై అవగాహన కల్పించాలి.

### గ్రీన్ ఎనర్జీపై అవగాహన కల్పించే దిశగా చర్యలు. వేడి (ఉష్ణోగ్రత) ప్రభావాన్ని తగ్గించటానికి ప్రజల్లో అవగాహన పెంచాలి. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు, చీఫ్ బ్యూరో మే,16: పల్లె వెలుగు** స్వరా?ంధ్ర, స్వఛతేంధ్ర కార్యక్రమంలో భాగంగా మే నెలలో వేడిని ఓడించండి ఇతివ ృత్తానికి అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా విస్త ృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో ఈనెల 17వ తేదీ శనివారం నిర్వహించే స్వరా?ంధ్ర, స్వఛతేంధ్ర కార్యక్రమ నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్షించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించవలసిన కార్యక్రమాలపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పర్యావరణ స్థిరత్వం,సమాజ వాతావరణం స్థితిస్థాపనకు ప్రోత్సహించడానికి నెలవారీ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా ఈనెల 17 వ తేదీన నిర్వహించే కార్యక్రమంలో వేడి ప్రభావాలను తగ్గించడానికి ప్రజల్లో అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా పిల్లల్లో వాతావరణ అవగాహన పెంపొందించడానికి బీట్ ది హిట్ అనే ఇతివ ృత్తంపై డ్రాయింగు,వ్యాచారచన పోటీలు నిర్వహించాలన్నారు. నీటిని సంరక్షించడానికి కార్యాలయాలు, ప్రభుత్వ భవనాలు,పాఠశాలలో వర్షపు నీటిని సంరక్షణ నిర్మాణాలను ప్రోత్సహించాలన్నారు. వ ృద్ధులు,పిల్లలు, కార్మికులు, బహిరంగ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వడదెబ్బ నివారణ ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశాలు,ఇండ్ల కాలనీలో,ఇతర నిర్మాణ పనులు జరుగుతున్న ఆయా ప్రాంతాలలో డ్వామా సంబంధిత శాఖల అధికారులు చలివేంద్రాలు ,షెడ్ నెట్లు ఏర్పాటు,వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. బస్సు స్టాప్ లు, రైల్వేస్టేషన్లు, మతపరమైన ప్రదేశాలు, మార్కెటు ప్రాంతాలలో షెడ్ నెట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. భవనాల వేడిని తగ్గించేందుకు జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించేందుకు పైకప్పు తోట పని, తోటల పెంపకంపై ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు తక్కువ ఆదాయ గ ృహాల పైకప్పులపై సోలార్ రిఫ్లక్టివ్ వైట్ పెయింట్లను ప్రోత్సహించడం ద్వారా ఇండోర్ ఉషో?గ్రతలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పశువులకు నీటి ఏర్పాట్లను చేయడం ఉన్న ట్యాంకులను తిరిగి నీటిని నింపటం తదితర వంటి చర్యలను పశువైద్య బ ృందాలు పర్యవేక్షించాలని అన్నారు.పక్షులు, వివిధ జంతువులకు మట్టి గిన్నెలతో నీటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచించారు. ఈ సమావేశంలో డిఆర్వో



వి.విశ్వేశ్వరరావు, సిపివో వాసుదేవరావు,డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్ కుమార్, జిల్లా వైద్య శాఖ అధికారి డా.ఆర్. మాలిని, డీఈవో కె.వెంకట లక్ష్మమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, ఉద్యానవన శాఖ డిడి యస్.రామ్మోహన్, ఇరిగేషన్ ఎస్సీ నాగార్జునరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ,జడ్పీ సీఈవో కె.భీమేశ్వరరావు, పరిశ్రమల శాఖ డిడి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి యం.ముక్కంటి, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఎన్.యస్ క ృపావరం, హౌసింగు పిడి సత్యనారాయణ,డిసిఓ శ్రీనివాసు,పశుసంవర్ధక శాఖ జెడి గోవిందరాజులు మున్సిపల్ కమీషనరు భాను ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ మృతి, 25 వేల తక్షణ సహాయం.





**శిరివెళ్ల :పల్లె వెలుగు** సిరివెళ్ల మండల పరిధిలోని మహదేవపురం గ్రామానికి చెందిన వీఆర్ఏ కె వెంకటసుబ్బయ్య 59 శుక్రవారం మ ృతి చెందినట్లు తాసిల్దార్ పుష్పకుమారి పేర్కొన్నారు. అనారోగ్యం కారణంగా విధినిర్వహణలో ఉన్న తలారి వీఆర్ఏ మ ృతి చెందడం పట్ల బాధిత కుటుంబం శోకసంద్రంలో మునిగింది. సమాచారం తెలుసుకున్న తాసిల్దార్ పుష్పకుమారి తక్షణ సాయం అందించాలని ఆదేశించారు ఈ సందరరేగా వీఆర్వో టీ చెన్నయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి బట్టు కుమార్ రమణ బాధిత కుటుంబ సభ్యులకు 25000 రూపాయలు తక్షణ సహాయంగా అందజేశారు. గ్రామంలో వీఆర్ఏ గా విశేష సేవలు అందించి మంచి పేరు గడించినట్లు పంచాయతీ కార్య దర్శి పేర్కొన్నారు.

## కిశోరి వికాసం.. బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది.

### ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి.



**పల్లె వెలుగు) గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలో నిర్వహించిన కిశోర వికాస ప్రోగ్రాం గురించి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రాజిక్ డైరెక్టర్ లీలావతి ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కిశోరి వికాసం-2 కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి క ృషితో చేయూతనిద్దామని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ లీలావతి అన్నారు. కిశోరి వికాసం-2 కార్యక్రమాన్ని మొదట పిడి మేడం గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడంతో పాటు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివ ృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వఛరేద సంస్థలు, కార్యక్రమం పునఃప్రారంభమైందని, 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి క ృషి చేయనున్నట్టు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్క్రైమ్, ఆన్లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ, గ్రామ సర్పంచ్ రవణమ్మ,ఏ సి పి డి ఓ,పద్మావతి, జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ సిఎస్ఆర్ టీం విజయలక్ష్మి, ఎంపీడీవో వాసుదేవ గుప్తా, సూపర్వైజర్ కళావతి, అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్,బాలికలు పాల్గొన్నారు..

# జాతీయ డెంగ్యూ దినోత్సవం :డాక్టర్ ముఖేష్



**శిరివెళ్ళ :-(పల్లె వెలుగు** 16వ తేదీ శుక్రవారం నాడు స్థానిక ఆసుపత్రి నందు డాక్టర్ ముకేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిచే జాతీయ డెంగీ దినోత్సవం సందరరేగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ. ప్రతి సంవత్సరము మే 16న డెంగ్యూ నివారణ దినం జరుపుకుంటామని దోమలను నివారిద్దాం డెంగ్యూను దూరంగా ఉంచుదాం అనే నినాదం తో పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ దీనివలన దోమల వ్యాప్తి జరగదని తెలిపారు. దోమలు కుట్టకుండా వ్యక్తిగత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం నాడు ఫ్రైడే డ్రైడే పాటించడం వలన దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. ఆడ ఏడీస్ ఈజిప్ట్ దోమ కాటు ద్వారా డెంగీ వ్యాధి వస్తుందని తెలిపారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారించడానికి రాపిడ్ కిట్లుతో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా డెంగ్యూ ప్రాథమిక నిర్ధారణపరీక్ష చేస్తారని తెలిపారు. వ్యాధి తీవ్రతను బట్టి రెండో వారంలో ఎలీషా పరీక్ష జిల్లా ఆస్పత్రిలు బోధనా ఆసుపత్రులలో చేస్తారని తెలిపారు. డెంగ్యూ అనుమానం వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. డెంగ్యూ వ్యాధి వచ్చిన వారికి 80% సపోర్టివ్ ట్రీట్మెంట్తో తగ్గిపోతుందని తెలిపారు. డెంగ్యూ హేమరేజ్ డెంగ్యూ షాక్ సింద్రోమ్ కేసులకు ప్లేట్లెట్స్ ఎక్కించాల్సి ఉంటుందని తెలిపారు దోమ కాటు ఆరోగ్యానికి కారణం కనుక ప్రతి ఒక్కరు దోమల వ్యాప్తి పై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెంగ్యూ మలేరియా ఆరోగ్య కార్యకర్త చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

# సిసిఆర్సి కౌలు రైతు కార్డులు తప్పనిసరిగా కౌలు రైతులకు మాత్రమే

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం: చీఫ్ బ్యూరో మే 1 6,పల్లె వెలుగు** రాబోయే ఖరీఫ్ సీజన్లో జిల్లాలో నాణ్యమైన, స్థానిక వినియోగానికి అనుకూలమైన సాగు రకాలను పండించడానికి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో రాబోయే ఖరీఫ్ సీజన్లో జిల్లా, మండల ప్రాంతాలవారీగా ఖరీఫ్ సీజన్లో వరి సాగు రకాలపై జిల్లా, మండల వ్యవసాయ అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పండిస్తున్న పిఆర్ 126 వరి రకాన్ని ఎగుమతి దారులు, వినియోగదారులు, ప్రాధాన్యత చూపకపోవడం వలన ఈ రకాన్ని ప్రోత్సహించకూడదని వ్యవసాయ అధికారులకు సూచించారన్నారు. ప్రత్యామ్నాయ రకాలైన ఎన్ ఎల్ ఆర్ 3238, ఎన్ టి యు 1293, ఎం టి యు 1010, ఎం టి యు 1224 వరి రకాలను ప్రోత్సహించాలని అన్నారు. ముఖ్యముగా ప్రతి వ్యవసాయ అధికారి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో విధిగా రైతులతో చర్చించి ఆయా ప్రత్యామ్నాయ రకాలను ఖరీఫ్ పంటకు సాగు చేయించాలని ఆదేశించారు. ఎం టి యు 1010 వరి రకం పౌరసరఫరాల శాఖ ద్వారా సేకరణ నిలిపి వేయడం వలన ఆ వరి రకం పండించినప్పుడు బయట మార్కెట్లో ఎగుమతులకు వెళ్లలేని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా ప్రభుత్వమే సేకరించే విధంగా అనుమతి కొరకు ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాయాలని డి ఎం సివిల్ సప్లయ్ అధికారిని ఆదేశించారు. సి సి ఆర్ సి కౌలు రైతు కార్డులు తప్పనిసరిగా కౌలు రైతులకు మాత్రమే జారీ చేసే విధంగా వ్యవసాయ అధికారులు, తహసిల్దారులు సంయుక్తంగా కలిసి పోలంబడి కార్యక్రమంలో పట్టాదారు రైతులను ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులును ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఎం సివిల్ సప్లైస్ అధికారి టి.శివరాం ప్రసాద్, డిఎస్ ఓ ఎన్.సరోజ, ఏ ఎస్ ఓ ఎం.రవిశంకర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి గణపతి



రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.రామాంజనేయ రాజు, మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం సైంటిస్ట్ గిరిజారాణి, డిపిఎం. వై.నూకరాజు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, కార్యదర్శి కె.శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌలు సాగు చేసే ప్రతి రైతు విధిగా కౌలు కార్డు పొందాలి..

### మండల వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి..



**పల్లె వెలుగు గడివేముల** మండలంలోని తిరుపాడు, గడిగరేవుల మరియు చిందుకూరు గ్రామాలలో పంట సాగు హక్కు పత్రాల విధి విధానాల గురించి రైతులకు తెలియజేయడమైనది. ఇందులో ముఖ్యంగా యజమాని మరియు సాగుదారుడు ఇద్దరు తమ ఆధార్ కార్డు ,పాస్ పుస్తకము, వన్ బి, బ్యాంక్ అకౌంట్ బుక్ తెచ్చి వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖ సిబ్బందిని సంప్రదించి వారి సమక్షంలో సంతకాలు చేసి ఓసి కానీ ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ గల కౌలు రైతులు అనగా పీఎం కిసాన్ 6000 మరియు అన్నదాత సుఖీభవ 14 వేల రూపాయలు ఒక సంవత్సరానికి 20వేల రూపాయలను ఒక రైతు మూడు విడతలుగా పొందుటకు అర్హుడు అవుతాడు. వీటి జారీ వల్ల పంట దాన్యం కొనుగోలు, పంటల బీమా, పంట నష్టము, యాంత్రికరణకు ఉపయోగపడతాయని, మండల వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి, రైతు సేవ కేంద్రం ప్రతినిధులు సచివాలయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ను పురస్కరించుకొని నేతృత్వంలో తిరంగా యాత్ర చేపట్టిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





**పెనుగొండ చీఫ్ బ్యూరో మే 16 పల్లె వెలుగు** భారత దేశం పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరలపై విజయవంతంగా నిర్వహించిన "ఆపరేషన్ సింధూర్" ను పురష్కరించుకొని పెనుకొండ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి పార్టీల నేత ృత్వంలో పెనుకొండ లో తిరంగా యాత్ర" ను చేపట్టిన లిరాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవిత

ఈ యాత్రలో భాగంగా పెనుకొండ ఎన్టీఆర్ సర్కిల్ నుండి దర్గా సర్కిల్ నుండి తెలుగు తల్లి సర్కిల్ వరకు ర్యాలీ గా వచ్చి అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించిన మంత్రి సవిత ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు జాతీయ జెండాలు పట్టుకొని,నినాదలతో పాదయాత్రగా వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి సవితమాట్లాడుతూ ఈ తిరంగ యాత్ర చేపట్టడానికి గల ముఖ్య ఉద్దేశ్యం ఆపరేషన్ సింధూర్ ని విజయవంతం చేసిన భారత సైన్యానికి క ృతజ్ఞతలు తెలుపుతూ,ప్రాణ త్యాగం చేసిన వీర జవాన్లకి శ్రద్ధాంజలి అర్పించి, దేశ భక్తిని ప్రోత్సహించటమే అని మంత్రి సవిత తెలిపారు. అదేవిధంగా ఈ యాత్ర చేపట్టడం ద్వారా భారత సైనికుల సాహసన్ని, ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం ద ృడతను ప్రజలకు తెలియజేస్తుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయంతో దేశ భద్రతపై మన నమ్మకం మరింత బలపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప నియోజకవర్గ ముఖ్య ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి నివాసానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**బనగానపల్లె మే 16 పల్లె వెలుగు** రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మన రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో కలిసి శుక్రవారం రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు మౌలిక సదుపాయాల కల్పన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నివాసానికి విచ్చే సారు. తన నివాసానికి విచ్చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రు డుకి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. బనగానపల్లె నియోజవర్గం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసిమంత్రి బీసీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రి ఎన్ఎండి ఫరూక్ లకు పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి సాదర స్వాగతం పలికారు.

## డెంగ్యూ నివారణకు పరిశుభ్రత ముఖ్యం




**బనగానిపల్లి మే 16 పల్లె వెలుగు** మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివశంకరుడుఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా 3 "సి" (చెక్ , క్లీన్, కవర్)లను ఖచ్చితంగా పాటించాలని మరియు ఇంటి చుట్టుప్రక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమే పరిశీలంచాలి ,అటువంటి నీటినిల్వలను శుభ్రం చేయండి లేదా తొలగించాలి. నీరు నిల్వ ఉండే తొట్టెలు, డ్రమ్ములు వంటి వాటిపైన మూతలను ఉంచాలని గ్రామ ప్రజలకు వివరించారు

**ఫ్రైడే డ్రై డే కార్యక్రమం** డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రై డే ర్యాలీ నిర్వహించబడింది మరియు జాతీయ డెంగ్యూ దినోత్సవం ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివశంకరుడు సబ్ యూనిట్ ఆఫీసర్ రత్నాచారి , ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు , ఆశ, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందాలి

## తహశీల్దార్ రమాదేవి.



**మహానంది, మే 16 పల్లె వెలుగు** – కౌలుకు భూమి తీసుకుని పంటలు సాగు చేసే రైతులు గుర్తింపు కార్డులు పొందాలని మహానంది తహశీల్దార్ పి.రమాదేవి పేర్కొన్నారు.శుక్రవారం మహానంది మండలం సీతరామాపురం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో కౌలు రైతులకు అవగాహన సదస్సును మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ..మండలంలోని గ్రామాల్లో పంట సాగు దారు హక్కు పత్రం ( సీసీఆర్సి కార్డు)పై రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని,అర్హత ఉన్న ప్రతి కౌలు రైతుకు కౌలు కార్డులు అందజేస్తామన్నారు.కౌలు రైతులకు సీసీఆర్సి కార్డు ఉంటేనే అన్నదాత సుఖీభవ,పంటల బీమా,పంట నష్టపరిహారం,పలు వ్యవసాయ సంక్షేమ పథకాలు పొందడానికి అర్హులవుతారన్నారు.కౌలు రైతులు పంట సాగు హక్కు పత్రం కొరకు సంబంధిత డాక్యుమెంట్లతో, రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ అధికారిని, గ్రామ రెవిన్యూ అధికారిని సంప్రదించాలన్నారు. కౌలు కార్డు కాలపరిమితి 11 నెలలు మాత్రమే ఉంటుందని,భూ యజమాని సాగుదారు హక్కు పత్రం పైన సంతకం పెట్టడం వలన అతని భూహక్కులకు ఎటువంటి భంగం కలగదన్నారు.కౌలు తీసుకున్న రైతుకు పంట మీద మాత్రమే అధికారం ఉంటుందని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో ముందస్తుగా వరి నాట్లు వేసుకోవాలని,తద్వారా రబీలో వేసే వరి మార్చి ఆఖరి లోపల కోత పూర్తి కావడానికి అవకాశం ఉంటుందన్నారు.మార్చి ఆఖరుకు కాలువలకు నీటిపారుదల ఆపుతారని,మార్చి నెలాఖరులోగా వరి పంట పూర్తి అయ్యేటట్లు రైతులు ప్రణాళిక చేసుకోవాలన్నారు.వరిలో మంచి స్వల్పకాలిక రకాలు అందుబాటులో ఉన్నాయని, మార్చి నెలాఖరు లోపల వరి పంట పూర్తి అయితే, ఏప్రిల్ మాసంలో సహజంగా వచ్చే అకాల వర్షాలు, గాలుల బెడద నుండి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి మోహన్,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి,గ్రామ వ్యవసాయ అధికారి,లక్ష్మీకాంత్,రైతులు పాల్గొన్నారు.

# కైరవాడి గ్రామంలో భూసార పరీక్షలు




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మే 16** గోనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో నల్లారెడ్డి స్వామి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపనీ లిమిటెడ్ నందు డిజిటల్ గ్రీన్ సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు(నత్రజని, భాస్వరం,పొటాష్ మరియు పిహెచ్ స్థాయి) నిర్వహించారు.అందులో డిజిటల్ గ్రీన్ సంస్థ తరుపున డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ రేఖ,ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపనీ లిమిటెడ్ సీఈఓ శ్రీనివాసులు డేటా ఆఫీసర్లు హనుమంతు నిర్వహించారు.కులుమాల,పెద్దనేలటూర్ అలువాల,వేముగోడు గ్రామాల నుంచి రైతులు పాల్గొన్నారు.భూసార పరీక్షలు నిర్వహించిన తర్వాత రైతులకు భూసార పరీక్షా ఫలితాల నిమిత్తం సర్టిఫికెట్స్ అందించారు. అలాగే డిజిటల్ గ్రీన్ వారు మొబైల్ యాప్ ఫార్మర్ డాట్ చాట్ యొక్క ఉపయోగాలు ఎలా ఉపయోగించాలో తెలియజేయడం జరిగింది. ఇంకా ఎవరైనా రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి అనుకొన్న వారు నల్లారెడ్డి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపనీ లిమిటెడ్ దగ్గరకు వచ్చి మట్టి శాంపిల్స్ ఇవ్వవలసిందిగా తెలియజేస్తున్నాము.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై దాన్యం కొనుగోలు






## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి

## తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి

## హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు

## ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీ పై వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

**ములుగు జిల్లా బ్యూరో,( పల్లె వెలుగు ) మే 16:** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృషా?రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తీప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టారాలీన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం ద ృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. జనవరి 26, 2025 తరువాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57, 467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, వీటి ద్వారా 16 లక్షల 67 వేల 936 మంది ప్రజలకు అదనంగా రేషన్ అందుతుందని మంత్రి తెలిపారు. మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి అర్హులకు రేషన్ కార్డులను జారీ చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కానారేన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ క ృషా? రావు మాట్లాడుతూ, ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వా నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతి పై కలెక్టర్ మీడియా సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలు ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. వీడియో కానారేన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర కింద చెల్లించామని అన్నారు. గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేస్తే ఈ సంవత్సరం 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కానారేన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణా కు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ద ృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాళ్ళు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోకపోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, తోపాటు అదనపు కలెక్టర్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల, సంపత్ రావు, సివిల్ సప్లై డిఎం రాంపతి, జిల్లా పౌర సరఫరాల అధికారి సయ్యద్ షా ఫైజల్ హుస్సేని, ఆయా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి- జగదీష్ గార్ల పెల్లిరోజు వేడుకలు...

## పెళ్లిరోజు సందర్భంగా శాలువాతో సన్మానం, మెమొంటో అందజేసిన కార్యకర్తలు.....



**ములుగు జిల్లా ప్రతినిధి . మే 16 పల్లె వెలుగు** బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ %ఢ%మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి– జగదీష్ గార్ల పెళ్లిరోజు సందరరేగా కార్యకర్తల మధ్య కేకు కట్ చేసి మిఠాయిలు పంచి పెళ్లిరోజు వేడుకలు జరుపుకున్నారు. తదనంతరంకార్యకర్తలు శాలువాతో సన్మానం చేసి మెమొంటో అందజేసిన పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుణ్య దంపతులకు అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలు ప్రసాదించవలెనని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఇలాంటి పెళ్లి రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసూార్తీగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎటునాగరం మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, దుర్గం రమణయ్య, ఎండి కాజా పాషా, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఆర్థికంగా ఆదాయం పెరుగుదల




**మహానంది మే 16 పల్లె వెలుగు ):–** పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఆర్థికంగా ఆదాయం పొందవచ్చని మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.జయలక్ష్మి తెలిపారు.కళాశాలలో చదువుతున్న మూడో సంవత్సరం విద్యార్థులకు పుట్టగొడుగుల పెంపకం,మహిళల ఆర్థిక సాధికారత అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ.. వ్యవసాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం ముత్యపు చిప్ప పుట్టగొడుగుల పెంపకం నిర్వహణ మరియు యాజమాన్యం అనే కరపత్రం విడుదల చేసి విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డా. ఎల్.విజయభాస్కర్, డా. జి.ఫరీద, డా. ఎం గురువి రెడ్డి,టీచింగ్ అసోసియేషన్ డా.టి.గణేష్,బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో ఎమ్మెల్యే వై, బాలనాగిరెడ్డి,



**నందవరం పల్లె వెలుగు మే 16** మంత్రాలయం, కచాపురం, నందవరం మండలం మాచాపురం,ఆదోని చేకూరి పంక్షన్ హాలు మరియు విబియస్ పంక్షన్ హాలు నందు జరిగిన వివాహ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వై, బాలనాగిరెడ్డి , మురళీ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో మంత్రాలయం మండల కన్వీనర్ బీమారెడ్డి, ధశరధరెడ్డి, ప్రహ్లాద చార్,ఈరన్న, బుజ్జి స్వామి తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోళ్లు భారీ స్థాయిలో జరుగుతుంది



## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) మే 16:** యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్ల అంశంపై మీడియాలో సరిగ్గా కవరేజీ రావడం లేదని తెలంగాణా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసంత ృప్తిని వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లు భారీ స్థాయిలో జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలపై స్పందించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి ఉత్తమ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామక ృషా?రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రికార్డు స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగ్ లు, టారాలీన్ కవర్లు అందుబాటులో పెట్టాలన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాల్లో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. గత జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కానారేన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలన్నారు. గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని, రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల ద ృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు. వీడియో కానారేన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ క ృషా? రావు మాట్లాడుతూ, ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళికా బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలన్నారు.

# ఇంధన శాఖ ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్ష

## సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్తు అంచనాలు, తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలి.

హైదరాబాద్ న్యూస్( పల్లె వెలుగు ) మే 16
తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఇంధన శాఖ ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు , డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అధికారులను అప్రమత్తం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. నిరుటితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగిందన్నారు. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ అత్యధికంగా 17,162 మెగావాట్లకు చేరుకుందని, ఈ డిమాండ్ 2025%--%26 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్లకు పెరుగుతుందని, ఆ మేరకు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్‌పైన దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలని, విద్యుత్ ఉత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్, కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. జీసీసీ హబ్?గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని, హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్‌ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలని, ఫ్యూచర్ సీటీలో టవర్లు, పోల్స్, లైన్స్ ఏవీ బహిరంగంగా కనిపించకుండా పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా సెక్రెటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్క్ వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలని చెప్పారు. దాదాపు160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునే ప్రణాళిక ఉండాలని, జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

# భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేయాలి

## సీఎం రేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శం.



హైదరాబాద్ న్యూస్( పల్లె వెలుగు ) మే 16
తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ పెరిగిందని తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్తు అంచనాలు, అవసరాలకు తగినట్లుగా విద్యుత్తు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రానికి వెల్లువెత్తిన పెట్టుబడులు, రాబోయే రోజుల్లో తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ప్రణాళిక తయారు చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఇంధన శాఖ ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, పరిశ్రమలతో పాటు గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు , డేటా సెంటర్లు, మాస్ ట్రాన్స్‌పోర్టేషన్ (మెట్రో, ఎలక్ట్రికల్ వెహికిల్స్) దృష్టిలో ఉంచుకొని పునరుత్పాదక విద్యుత్‌పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాలను ముందస్తుగా అంచనా వేసి రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల వచ్చే మూడేండ్లలో విద్యుత్ డిమాండ్ పెరుగుతుందని అధికారులను అప్రమత్తం చేశారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మూడేండ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. నిరుటితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరిగిందన్నారు. అయినప్పటికీ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ అత్యధికంగా 17,162 మెగావాట్లకు చేరుకుందని, ఈ డిమాండ్ 2025%--%26 లో 18,138 మెగావాట్లు, 2034.35 నాటికి 31,808 మెగావాట్లకు పెరుగుతుందని, ఆ మేరకు అవసరాలు, అంచనాలను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. ప్రధానంగా క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్‌పైన దృష్టి సారించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపైన దృష్టి సారించాలని, విద్యుత్ ఉత్పత్తిలో ప్రఖ్యాతిగాంచిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్, మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్ల విద్యుత్, కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. జీసీసీ హబ్?గా హైదరాబాద్ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. భవిష్యత్తులో డేటా సెంటర్ల హబ్‌గా మారబోతుందని, హైదరాబాద్‌లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం చెప్పారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్‌ఎండీఏ తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైన దృష్టి సారించాలని, ఫ్యూచర్ సీటీలో టవర్లు, పోల్స్, లైన్స్ ఏవీ బహిరంగంగా కనిపించకుండా పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా సెక్రెటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్క్ వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలని చెప్పారు. దాదాపు160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునే ప్రణాళిక ఉండాలని, జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

# డెంగ్యూ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలి

## కాటాపూర్ పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ రంజిత్

## ఘనంగా జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) మే 16 : డెంగ్యూ వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని, భాగస్వామ్య పద్ధతులు ఉపయోగించడం ద్వారా డెంగ్యూ వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేముల రంజిత్ అన్నారు. కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ రంజిత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో, గ్రామస్తులతో కలిసి శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. డెంగ్యూ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రంజిత్ మాట్లాడుతూ దోమ.. పుట్టకుండా.. కుట్టకుండా చర్యలు తీసుకుని, డెంగ్యూ వ్యాధి రాకుండా నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించారు.అలాగే వ్యాధి నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆరోగ్య అవగాహన కల్పించారు. దోమల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. లార్వా వ్యాప్తి చెందకుండా ఉండేందుకు పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా, మురికి గుంటలు ఏర్పడ కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెరలు కూడా వాడాలని సూచించారు. ప్రతీ శుక్రవారం " డ్రైడే-ఫ్రైడే" గా పాటించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ సంతోషి, ఫార్మసిస్ట్ శివరంజని, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్, హెల్త్ అసిస్టెంట్లు ముత్తయ్య, అనిల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో రేపు అత్యాధునిక పద్ధతిలో మాంస శుద్ధి "స్లాటర్ హౌస్" ప్రారంభం..

## 12 లక్షలతో కాంగ్రెస్ నాయకుని విరాళంతో ఏర్పాటు..




ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు మే 16: ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వనదేవత ప్రాంగణంలో ప్రజలకు సుచికరమైన నాణ్యమైన మాంసాన్ని అందించాలని లక్ష్యంతో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల ప్రియ భక్తుడు, కూరాకుల ఆంజనేయులు గారి విరాళం 12 లక్షలతో విలువగల పోర్టబుల్ స్లాటర్ హౌస్ నిర్మాణం చేపట్టారు. వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు 12 లక్షలతో అత్యధిక సౌకర్యాలతో నిర్మించిన ఈ కబేలా (జంతువదశాల) నిర్మించారు. మేడారంలో నిర్మించిన కబేళాతో భక్తులకు, ప్రజలకు నాణ్యమైన మాంసం ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయి. మేడారంలో మాంసం విక్రయించే వ్యాపారులు సుమారు 150 వరకు ఉంటారు. భక్తుల, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మాంసం కోసం గొర్రెలు మేకలను వధించేందుకు అత్యధిక సౌకర్యాలతో స్లాటర్ హౌసును రేపు శనివారం ప్రారంభించనున్నారు. అత్యాధునిక పద్ధతిలో మాంసం వ్యర్థాలతో వేరే ఉత్పత్తి చేసే ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. మాంసాన్ని నిల్వ చేసేందుకు ప్రత్యేకంగా ఫ్రీజర్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. మాంసం నాణ్యత నిర్ధారించేందుకు పశు వైద్యుని నియమించారు. అందరూ ఆరోగ్యంగా ఉండడానికి మేడారానికి వచ్చే భక్తులు స్లాటర్ హౌస్ ను వినియోగించుకోవాలని పశువైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు కోరుతున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

## -తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి




ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) మే 16 : తాడ్వాయి మండలంలోని వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా, మద్యం సేవించి వాహనాలను నడిపిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి వాహనదారులను హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో వాహన దారులకు బ్రీత్ అనలైజర్ తో ఆల్కాకహాల్ స్థాయిని పరీక్షించారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు పోలీస్ శాఖ అనేక చర్యలు చేపడుతున్న ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని గుర్తు చేశారు. మైనర్లకు, తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపిస్తే భారీ జరిమానతో పాటు, కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ పథకంపై అవగాహన పెంచుకోవాలని ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు సక్రు నాయక్

## వయోజనులకు అక్షరాస్యత కోసం అవగాహన కార్యక్రమం కాటాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఉల్లాస్ కమిటీ ఏర్పాటు




ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) మే 16 : ఉల్లాస్ పథకంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కాటాపూర్ జడ్.పి. హెచ్.ఎస్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సక్రు నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గ్రామ ప్రముఖులు, పేరెంట్స్ తో( ఉల్లాస్) వయోజనులకు అక్షరాస్యత కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ప్రోగ్రామ్ లక్ష్యం అన్నారు. ప్రాథమిక అక్షరాస్యత ఆర్థిక అక్షరాస్యత డిజిటల్ అక్షరాస్యత ఆరోగ్య సంరక్షణ అవగాహన కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ పథకం లక్ష్యమన్నారు. గ్రామంలో చదువుకోని వారిని గుర్తించి పది రోజు రాత్రి వారికి రెండు గంటల పాటు బోధించాలని సూచించారు. అనంతరం నిరీక్ష రాశులను గుర్తించు కంపెనీ ఏర్పాటు చేశారు. కాటాపూర్ ఉల్లాస్ కమిటీ కన్వీనర్ బాణాల సుధాకర్, కో కన్వీనర్ రోజా రాణి లతో పాటు, పదిమంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులి నరసయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి దానకర్ నరసింహారవు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సర్ోసభ్యులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుణగంటి బుచ్చయ్య గౌడ్ కుటుంబానికి నాయకుల పరామర్శ





కేసముద్రం, మే 16(పల్లె వెలుగు :నరసింహుల పేట మండలం గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన గుణగంటి రాజన్న గౌడ్, మోహన్ గౌడ్, జగన్ గౌడ్, కమలాకర్ గౌడ్ ల తండ్రి గుణగంటి బుచ్చయ్య గౌడ్ మరణించగా శుక్రవారం కేసముద్రం మండల నాయకులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, చాగంటి కిషన్, సిపిఎం మండల కమిటీ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ శ్రద్ధాంజలి ఘటించి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కొండేటి కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్ ఒక శాంతికాముక దేశం అట...

## ప్రధాని షెహబాజ్ ప్రవచనాలు

పాకిస్థాన్ శాంతిని కోరుకునే దేశమే అయినప్పటికీ, ఆత్మరక్షణ కోసం తగిన రీతిలో బదులిచ్చే హక్కు తమకుందని ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ శుక్రవారం స్పష్టం చేశారు. దేశ సైనిక దళాలకు కృతజ్ఞతలు తెలుపుతూ నిర్వహించిన 'యౌమ్-ఎ-తషక్కర్' (కృతజ్ఞతా దినోత్సవం) సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవలి కాలంలో భారత్, పాకిస్థాన్ మధ్య నాలుగు రోజుల పాటు సరిహద్దుల్లో డ్రోన్లు, క్షిపణులతో దాడులు ప్రతిదాడులు జరిగిన నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మే 10న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. 'యౌమ్-ఎ-తషక్కర్' దినోత్సవం ఇస్లామాబాద్‌లో 31 తుపాకుల వందనంతో, ఇతర ప్రావిన్షియల్ రాజధానుల్లో 21 తుపాకుల వందనంతో ప్రారంభమైందని ప్రభుత్వ ఆధ్వర్యంలోని రేడియో పాకిస్థాన్ తెలిపింది. సాయుధ దళాలకు సంఘీభావం తెలుపుతూ దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు, ర్యాలీలు నిర్వహించారు. ఇస్లామాబాద్‌లోని ప్రధానమంత్రి నివాసంలో షెహబాజ్ షరీఫ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ సాయుధ దళాలు ఇటీవలి ఘర్షణల్లో సమర్థవంతంగా, దీటుగా స్పందించాయని, దేశ సైనిక చరిత్రలో అదొక సువర్ణ?ధ్యాయం అని ప్రశంసించారు. అనంతరం, ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఇటీవల భారత దాడుల్లో మరణించిన స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసఫ్ ఇంటికి వెళ్లారు. ఆయన వెంట రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్, సమాచార శాఖ మంత్రి అత్తావుల్లా తరార్ కూడా ఉన్నారు. ఉస్మాన్ యూసఫ్ కుటుంబ సభ్యులకు ప్రధాని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మృతిచెందిన అధికారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.